# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 04, మార్చి 2026 16 పేజీలు




16వ పేజీలో...

## గోదావరిలో ఇద్దరు వ్యక్తులు గల్లంతు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి03**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మల్లేపల్లి పార్కు ఇంటెక్ వెల్ వద్ద మంగళవారం గోదావరిలో దిగి స్నానం చేస్తూ ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. మణుగూరు మండలంలోని పద్మగూడెం గ్రామానికి చెందిన పద్దం ప్రసాద్(35)



2వ పేజీలో...


### చంద్రగ్రహణ ప్రభావంతో భద్రాద్రి రామాలయం..

# తలపులు మూసివేత

- ఉదయం 8.30కు ద్వారబంధనం.. రాత్రి 8నుండి శ్రీరామ దర్శన భాగ్యం
- గ్రహణకాలంలో నిత్యకైంకర్యాలకు విరామం, శుద్ధి అనంతరం పునఃప్రారంభం
- భక్తులకు దేవస్థానం విజ్ఞప్తి: నిర్ణీత సమయాల్లోనే దర్శనాలకు అనుమతి
- ఆధ్యాత్మిక నియమాలు పాటిస్తూ భద్రాచలం దేవస్థానం దర్శనాలు

**భద్రాచలం ప్రభాతవార్త :** చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఆగమ శాస్త్రానుసారం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ఆలయ ప్రధాన ద్వారాలు మూసివేశారు. గ్రహణకాలంలో నిత్యార్చనలు, దర్శనాలు తాత్కాలికంగా







దొంతికుంట శాటిలైట్ మ్యాప్

2వ పేజీలో...

# విహారమా..
# వ్యవసాయమా ?

## దొంతికుంటలో మంజూరైన పనుల క్యాటగిరి ఏమి

- పర్యాటకమైతే సాగునీటి చెర్వు నాశనం
- దీన్ని ఏం చేయదల్చుకున్నారు
- ఈ నిధులతో ఎజి కాలేజ్‌దాకా రోడ్ విస్తరించొచ్చు
- నిండా నీరుండగా పూడిక అంచనాలెప్పుడు తీశారు
- ఇంజనీర్ల "ప్రీలెవెల్స్" వివరాలు బయటపెట్టాలి
- వాటర్ అన్లోడ్ చేయకున్నా సిల్ట్ తీయొచ్చు
- ఇరిగేషన్ వారు శ్వేతపత్రం విడుదల చేయాలంటూ డిమాండ్లు

**అశ్వారావుపేట, ప్రభాతవార్త :** కొద్దిరోజులుగా పట్టణంలోని ప్రధాన సాగునీటి వనరైన (వాటర్‌బాడీ) దొంతికుంట పై సాగుతున్న రభస తెలియంది కాదు. కాగా ఇప్పుడు ఈ అంశంమీద మరో సరికొత్త సాంకేతిక సంశయాలు రైతుల మెదళ్ళను తొలిచేస్తున్నాయి. ఉపోద్ఘాతం లేకుండా నేరుగా విషయంలోకి వచ్చేస్తే..,ఇప్పుడేదైతే ఈ రిజర్వాయర్ ని అభివృద్ధి చేయడానికి రూ.5కోట్ల మంజూరీ తెచ్చామని చెబుతున్నారో.,ఆ ఖర్చుని లేదా ఆ సివిల్‌వర్క్స్‌ని సంబంధిత నీటిపారుదల శాఖ వారు ఏ క్యాటగిరికి వెచ్చించాలనుకుంటున్నారో వెల్లడించాలంటూ పట్టణంలో డిమాండ్లు పుట్టుకొస్తున్నాయి. క్యాటగిరి అంటే ఇందులో రెండున్నాయట. ఒకటి విహార అవసరాలకా లేక సాగునీటి చెరువు సామర్థ్యాన్ని పెంచడానికా అనే దానికి స్పష్టత ఉండాలంటున్నారు.



2వ పేజీలో...

# ఇక ప్రజాక్షేత్రంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం

- రేవంత్ మార్క్ రాజకీయం...
- సకలజనుల సంక్షేమమే ధ్యేయం...
- అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం...
- కలెక్టర్లకు దిశా, నిర్దేశం చేసిన సీఎం
- సీఎం మీటింగ్‌కు హాజరైన ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్..

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తనదైన శైలిలో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెడుతుంది. తెలంగాణలో అధికారంలోకి వచ్చి దాదాపు 25 నెలలు అవుతుంది.సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. వాటిని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకు వెళ్లే కార్యక్రమాన్ని అధికారికంగా ఇంతవరకు చేపట్టలేదు.. ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ప్రతిపక్ష పార్టీలు ఒకవైపు గగ్గోలు

# ఎల్ఐసిలో భారీ స్కామ్

- ఏజెంట్ల కక్కుర్తి
- బతికుండగానే 'చంపేసి' కోట్లు కొల్లగొట్టిన వైనం
- ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన అధికారులు ఎవ్వరు...?
- తిలా పాపం తలా పిడికెడా..?

అశ్వాపురం, ప్రభాతవార్త, భద్రాచలం ఎల్ఐసి బ్రాంచ్





2వ పేజీలో...

### ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమస్యలు

# తీరేనా?

- ఎంసిహెచ్‌లో లిఫ్ట్ లేక బాలింతల,వృద్ధులకు ఇబ్బందులు దాతలు ఇచ్చిన వాటర్ ప్లాంట్‌కు దిక్కేది
- హెచ్ డి ఎస్ నిధులు ఎటుబాయె
- కలెక్టర్ ఆదేశాలు బేఖతార్
- మార్క్‌డ్రిల్ నిర్వహిస్తే మరిన్ని సమస్యలు వెలుగులోకి..

ఖమ్మం వైద్య విభాగం, (ప్రభాతవార్త)



16 లో..

# విహారమా.. వ్యవసాయమా ?

### పర్యాటకమైతే సాగునీటి వనరు నాశనమే

నిజమే ఓ సాగునీటి వనరుని మరింత బలోపేతం చేయడానికి అంటే దానిలోని పూడిక తీయడం, తూములు బాగుచేయడం, క్యాచ్‌మెంట్ ఏరియాని సమర్ధవంతంగా తయారుచేయడం వంటి పనులన్నమాట. సహజంగా నీటిపారుదల విభాగంలో ఈ వర్కులు నిత్యకృత్యం. మనందరికీ తెలుసును దీన్నే "మైంటెనెన్స్" అంటారు. ప్రతీ దాంట్లో ఈ ప్రక్రియ సర్వసాధారణం. కానీ ఈరోజున దొంతికుంట చెర్వు అభివృద్ధి పేరిట ఇరిగేషన్ వారు తయారుచేసిన ప్రాధమిక అంచనాలను పరిశీలించినప్పుడు ఇది ఖచ్చితంగా "విహారఅవసరాలకోసమే" అనేది సుస్పష్టం. దీనిపేరే మినీట్యాంక్‌బండ్. పైగా చెర్వు చుట్టూతా వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని ఎంఎల్ఏ ఆదినారాయణే ఇటీవల మున్సిపల్ ఎన్నికల వాగ్ధానంలో ప్రబలంగా చెప్పారు. సెంట్రల్ లైటింగ్, ఐల్యాండ్ అభివృద్ధి, ఎంట్రీ అండ్ ఎగ్జిట్ ఆర్చ్‌లూ అబ్బో ఇలాంటి "సాగునీటి అభివృద్ధేతర" అంచనాలన్నీ ఇందులో ఉన్నాయి. ఓ ముగ్గురు రాష్ట్ర స్థాయి బడా కాంట్రాక్టర్లు ఇదే విషయాన్ని ప్రభాతవార్త తో ఇష్టాగోష్ఠిగా ముచ్చటిస్తూ అసలు రహస్యాన్ని బయటపెట్టారు. కేవలం విహార అవసరాలకోసమే అభివృద్ధి అయితే.,సాగునీటి చెర్వు స్వరూపం మారిపోతుందని, అదే వాటర్‌బాడీ స్టైన్‌క్తైన్‌కి ఖర్చుపెడితే ఆ సాగునీటి చెర్వు పర్యాటకానికి పనికిరాదని, ఈ మౌలిక సూత్రం "దొంతికుంట భవిష్యత్తుని" నిర్ధారిస్తుందని వారు చెప్పడం చూస్తే ఎంతటి ప్రమాదకర పరిస్థితి కనిపించకుండా కమ్ముకుంటున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందుకనే పట్టణ పౌరులంతా ఇరిగేషన్ అధికారుల్ని చేస్తున్న డిమాండ్ ఇదే. సాగునీటి చెర్వు భౌగోళిక స్వరూపాన్ని మార్చేసి చరిత్రహీనులుగా మారాలని బహుశా ఎవరూ కోరుకోరేమో చూద్దాం.

### నిండా నీరుండగా పూడిక అంచనాలెప్పుడు తీశారు ?

దొంతికుంటలో తాజా అభివృద్ధిగా చెప్పబడుతున్న (చేయబోతున్న) పనుల విషయంలో ఇరిగేషన్ ఇంజనీర్లు ఒక ప్రధాన ప్రశ్నకు సమాధానం చెప్పాలి. చెర్వులో పూడిక కోసమంటూ పెద్ద ఎత్తున నిధులను ఎస్టిమేషన్‌లో పెట్టారు కదా. ఈచెర్వు ఎప్పుడూ కూడా పూర్తిగా ఎండి అడుగు బయటపడ్డ సందర్భాలు ఉండవు. ఎందుకంటే 5 అడుగుల మేర "డెడ్‌స్టోరేజ్" ఉంటుంది. ఇలాటి పరిస్థితుల్లో నీటి అడుగున సిల్ట్ ఏమేరకు పేరుకున్నదో.,దాన్ని ఏవిధంగా అంచనావేశారో ఇంజనీర్లు సూటిగా సమాధానం చెప్పాలి. ఉజ్జాయింపుగా తీశామని సమర్ధించుకోవచ్చు. నాలుగైదేళ్ళక్రితమే మిషన్‌కాకతీయ పథకంలో ఈ చెర్వులో పూడిక తీశారా లేదా. మరి ఇంతలోనే అంత పూడిక పేరుకుపోయిందా ఏమి. నీటి అడుగున పేరుకుపోయిన పూడిక ని కూడా అంచనావేసే అధునాతన పద్ధతులూ అందుబాటులో ఉన్నాయి. "మెరైన్ ఇంజనీరింగ్ లేదా డైవింగ్ ఎక్స్‌పర్ట్ కాంట్రాక్ట్" విధానాల ద్వారా ఇది సాధ్యమే. పోనీ అలాంటి సబ్‌మెరైన్ ఇంజనీరింగ్ ద్వారా నీటి అడుగున ఉన్న సిల్ట్ అంచనా వేశారా., అసలు పూడిక విషయంలో మీవద్ద ఉన్న స్పష్టమైన ఎస్టిమేషన్లేమిటో బయట పెట్టాలి. "ప్రీలెవెల్స్" వివరాలు మీవద్ద సిద్ధంగా ఉన్నాయా లేదా. నీటిని మొత్తం తోడిపారబోశాక ఈ ప్రీలెవెల్స్ అందుబాటులో ఉంటాయని మీరు చెప్పవచ్చు. మరైతే ముందస్తు అంచనాలు ఏవిధంగా తయారు చేశారో వివరించాల్సి ఉంటుంది.

### ఈ డబ్బుతో ఎజి కాలేజ్‌దాకా రోడ్ విస్తరించవచ్చు

దొంతికుంటకి ప్రస్తుతం రూ.5కోట్లు.,దశలవారీగా అది రూ.10 కోట్లు లేదా ఇంకా ఆపైనే అని ఇంజనీర్లే చెబుతున్నారు. ఇన్నికోట్లు పెడితే ఈ చెర్వులో కనిపించే అభివృద్ధి ఏమిటి, దీన్ని ఎవరు వినియోగించుకుంటారు. రాత్రివేళల్లో దేదీప్యమానంగా లైట్లు వెలిగిపోతాయంటూ కొందరు కాంగ్రెస్ లీడర్లు చంకలు గుద్దుకుంటున్నారు. విత్యుత్ వెలుగుల్ని చూసేస్తే కడుపునిండిపోతుందా. ఈ డబ్బుతో ఖమ్మ రోడ్‌లో ఎజి కాలేజ్ దాకా డివైడర్ సెంట్రల్ లైటింగ్ పెట్టవచ్చు. అలానే రాజమండ్రి వైపు స్టేట్ బోర్డర్ దాకా పొడిగించవచ్చు. ఖమ్మం రోడ్‌లో అయితే కళాశాలల విద్యార్ధులు రోడ్ దాటాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారు. ఏక్షణాన ఏవార్త వినాల్సి వస్తుందోనని అందరూ ఆందోళన పడుతుంటారు. తహశీల్దార్, ఎంపిడిఓ , ఎంఎల్ఏ కార్యాలయాలూ ఈదారిలోనే ఉండటం వల్ల ప్రజలు పెద్దఎత్తున ఇటుగా వస్తుంటారు. అందరూ ప్రమాదంలోనే ఉన్నట్లే. ఎన్నేళ్ళుగానే కనిసం బ్యారికేడ్లు పెట్టమని ప్రజలంతా విజ్ఞప్తి చేస్తున్నా గుడ్డి సర్కార్‌కి కళ్ళు కనిపించడంలేదు. అందువల్ల రూ.కోట్లాది ప్రజాధనాన్ని చెర్వులో పోసేకన్నా దాన్ని తీసుకొచ్చి రహదార్ల విస్తరణకో లేదా పట్టణంలో డ్రైన్స్ నిర్మాణానికో ఖర్చుచేస్తే సార్ధకత వస్తుంది. మా ఇష్టం మీరెవరు చెప్పడానికి మేం మోనార్కులం అనేధోరణిలో ఉంటే ఎవరూ చేయగలిగేదేం ఉండదు. కాలమే ప్రతీదానికీ సమాధానం చెబుతుంది.

# చంద్రగ్రహణ ప్రభావంతో భద్రాద్రి రామాలయం తలుపుల మూసివేత

మొదటి పేజీ తరువాయి..

నిలిపివేయబడినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.హిందూ సంప్రదాయాల ప్రకారం గ్రహణ సమయాన్ని పవిత్ర ఆచారాలతో, నియమాలతో గడపడం ఆనవాయితీ. ఆలయంలోనూ అదే విధంగా శాస్త్రోక్త విధానాలు అమలు చేసారు . గ్రహణ ప్రారంభానికి ముందు ద్వారబంధనం చేసి, గ్రహణం ముగిసిన అనంతరం సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాలు నిర్వహించడం పరంపరగా కొనసాగుతోంది.గ్రహణం ముగిసిన తర్వాత ఆలయ పరిసరాల్లో శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి, రాత్రి 8 గంటలకు మళ్లీ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.. భక్తులు నిర్ణీత సమయాలను గౌరవించి సహకరించాలని దేవస్థానం విజ్ఞప్తి చేసింది.గ్రహణకాలంలో ఇంటివద్దే జపధ్యానాలు, శ్రీరామనామ స్మరణ చేయాలని పండితులు సూచిస్తున్నారు. గ్రహణం అనంతరం స్నానదానాది పుణ్యకార్యాలు నిర్వహించడం శ్రేయస్కరమని ఆధ్యాత్మిక వర్గాలు పేర్కొంటున్నాయి.భద్రాద్రి క్షేత్రంలో ప్రతి ఆచారం, ప్రతి నియమం శాస్త్రబద్ధంగా కొనసాగుతుండడం భక్తుల విశ్వాసాన్ని మరింత బలపరుస్తోంది. రాత్రి 8 గంటల నుంచి స్వామివారి దర్శనాలు పునఃప్రారంభమయినాయి.

# ఎల్‌ఐసిలో భారీ స్కామ్

మొదటి పేజీ తరువాయి..

కార్యాలయంలో సినీ ఫక్కీలో జరిగిన అశ్వాపురం మండలానికి సంబంధించిన ఓ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. నిరుపేదలు, అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతూ అశ్వాపురం ప్రాంతానికి చెందిన కొందరు కేటుగాళ్లు ఏకంగా రూ. 1.52 కోట్లను కాజేశారు. బతికున్న వ్యక్తులను చనిపోయినట్లుగా చిత్రీకరించి, నకిలీ పత్రాలతో క్లెయిమ్లు పొందిన ఈ ఘరానా మోసం స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది.

### మోసం జరిగిందిలా..

అశ్వాపురం మండలానికి చెందిన సీతారాంపురం గ్రామానికి చెందిన ఇద్దరు ఎల్‌ఐసి ఏజెంట్లు మరికొంతమంది ఒక ముఠాగా ఏర్పడి, ఎల్‌ఐసి నిబంధనల్లోని లొసుగులను ఆసరాగా చేసుకున్నారు. ఎంపిక చేసిన కొంతమంది వ్యక్తుల పేరిట పాలసీలు తీసుకుని,వారు చనిపోయారంటూ తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలను ఏజెంట్లు సృష్టించారు. బీమా చెల్లింపులో క్షేత్రస్థాయిలో విచారణ చేయాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో,ఈ కేటుగాళ్లు సులభంగా కోటిన్నర రూపాయలకు పైగా సొమ్మును డ్రా చేసుకున్నారు.

### నిద్రలేచిన అధికారులు, పోలీసులకు ఫిర్యాదు

అంతా అయిపోయి, ఖజానా ఖాళీ అయ్యాక గానీ ఎల్‌ఐసి బ్రాంచ్ నిర్వాహకులకు విషయం బోధపడలేదు. అంతర్గత తనిఖీల్లో ఈ అక్రమాలు బయటపడటంతో లబోదిబోమంటూ వారు పోలీసులను ఆశ్రయించారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఇంత భారీ మొత్తంలో నగదు పక్కదారి పడుతున్నా ఉన్నతాధికారులు ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలు భద్రాచలం బ్రాంచ్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతుండటంతో పాలసీదారుల్లో ఆందోళన మొదలైంది.బ్రాంచ్ అధికారుల సహకారం లేకుండా ఇంత పెద్ద మొత్తంలో స్కామ్ జరగడం సాధ్యమేనా అని నకిలీ పత్రాలను వెరిఫై చేయడంలో సిబ్బంది ఎందుకు విఫలమయ్యారని,సాధారణ ప్రజలకు క్లెయిమ్ రావాలంటే నెలల తరబడి తిప్పించే అధికారులు, ఈ కేటుగాళ్లకు ఎలా సహకరించారు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యుల సొమ్ముకు భద్రత కల్పించాల్సిన సంస్థలో ఇలాంటి "ఘరానా మోసాలు" చోటుచేసుకోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### కేటుగాళ్లకు సహకరించిందెవరు..?

ఒక ధృవీకరణ పత్రం రావాలంటేనే సవా లక్ష విచారణలు,నోటీస్ బోర్డులలో పెట్టి ధృవీకరణ పత్రాలు ఇచ్చే అధికారులు,అలవోకగా బ్రతికున్న మనిషి చనిపోయాడు అని ధ్రువీకరణ పత్రం ఎలా ఇచ్చారు. ఇందులో ఎన్ని మతలబులు దాగున్నాయి. సంస్థాగతంగా విచారణ చేయాల్సిన ఎల్‌ఐసి అధికారులు ఎటువంటి విచారణ లేకుండా నామినీల ఎకౌంట్లో ఎలా బీమా పైసలు జమ చేశారు అనేటివి అంతుచిక్కని ప్రశ్నలుగా మిగిలాయి. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన అధికారుల దగ్గర నుండి ఇన్సూరెన్స్ ఆఫీసులో ఫైల్ కదిలించే అధికారుల దాకా ముడుపులు ముట్టాయా అనే అనుమానం కూడా లేకపోలేదు. ఏది ఏమైనా ఉన్నత స్థాయి అధికారులు సమగ్ర విచారణ జరిపి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఇక ప్రజాక్షేత్రంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం...

మొదటి పేజీ తరువాయి..

పెడుతుండగా మరోవైపు అధికార కాంగ్రెస్ ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ తో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెడుతుంది. దీనికి గాను అధికార యంత్రాంగాన్ని సంసిద్ధత చేసే లక్ష్యంతో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్ల సమావేశాన్ని హైదరాబాదులో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు 99 రోజులపాటు నిర్వహించే యాక్షన్ ప్లాన్ పై సీఎం కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు. 99 రోజులపాటు నిరంతరం నిర్వహించబోయే కార్యక్రమాలపై కలెక్టర్లకు సీఎం అవగాహన కల్పించారు. అనేక కీలక సూచనలను సీఎం చేశారు......

### ప్రజల క్షేత్రంలోకి రేవంత్...

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తుంది. దీనిలో ప్రధానంగా రేషన్ కార్డులు, సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు... ఈ పథకాలు అన్నింటిపై లబ్ధిదారులు అభిప్రాయాలను గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలలో ప్రజలందరికీ తెలిసేలా వెల్లడించాలని ఆ వైపుకు అధికారులు కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులు చెప్పే అభిప్రాయాలను వారికి అందుతున్న లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణను చేపట్టాలని అన్నారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాఠశాల విద్య నుండి ఉన్నత విద్య వరకు విద్యావ్యవస్థలో తీసుకు వస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనానికి సంబంధించి బిల్లులు సంబంధిత ఏజెన్సీలకు వెంటనే అందేలా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు గాను వాటికి సమీపంలో ఉన్న మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలని తద్వారా ప్రభుత్వ వైద్యాన్ని పేద ప్రజలకు చేరువ చేయాలనే తమ లక్ష్యాన్ని ప్రజలకు వివరించాలని సీఎం కలెక్టర్ ను ఆదేశించారు. దీని ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు.....

### రేపటినుండి జూన్ 12 వరకు ప్రగతి ప్రణాళిక.....

నిజమైన అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికను రూపొందించడం జరిగిందని అది రేపటి నుండి ప్రారంభమై జూన్ 12 వరకు కొనసాగుతుందని సీఎం వెల్లడించారు. దీనిగాను ఐదు దశల్లో యాక్షన్ ప్లాన్ తయారుచేసి అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఆ శాఖ నోడల్ శాఖగా వ్యవహరిస్తుందన్నారు. ఏప్రిల్ 2వ తేదీన గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని, ఏప్రిల్ 16వ తేదీన మండల స్థాయిలో కార్యక్రమం చేపట్టాలని, మే 2వ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని, మే 22న జిల్లాస్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని,జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సీఎం పేర్కొన్నారు. .....ప్రధాన అంశాలు ఇవే.... గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ చేయాలన్నారు. అదేవిధంగా ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నాయో సంబంధిత శాఖల ద్వారా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, పిల్లల భద్రత విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, విద్యార్థులు డ్రగ్స్ వైపు మళ్ల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,రైతాంగానికి సంబంధించిన సంక్షేమ పథకాలు, వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం,విద్యను బలోపేతం చేసే కార్యక్రమాలు, యువత కు సంబంధించి క్రీడలను ప్రోత్సహించడం, దానికి సంబంధించిన ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమాలు చేపట్టాలని, మహిళలకు అందించే సంక్షేమ పథకాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని, పర్యావరణానికి సంబంధించిన కార్యక్రమాలు వినూత్నంగా చేపట్టాలని సీఎం కలెక్టర్ ను ఆదేశించారు దీనికి సంబంధించి రేపు ఉమ్మడి జిల్లాలో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాక సమావేశాలు నిర్వహించి 99 రోజుల నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలను చేపట్టాలని తద్వారా ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దీని కొరకు ప్రత్యేక మొబైల్ యాప్ ను రూపొందించడం జరుగుతుందని సీఎం వివరించారు. ఖమ్మం జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి పథకాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ ఈ సమావేశంలో వివరించారు. కలెక్టర్ల సమావేశంలో ఖమ్మం జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరు కాగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్ లో ఉన్న కారణంగా ఈ సమావేశంలో పాల్గొనలేదు.

## మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి వర్ధంతిని విజయవంతం చేయండి

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి

కామేపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో దివంగత మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి 10వ,వర్ధంతిని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9:30 గంటలకు వెంకట్ రెడ్డి విగ్రహం వద్ద నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ నా యకులు,గ్రామ శాఖల అధ్యక్షులు,సర్పం చ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధు లు,అను బంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు, రామ్ రెడ్డి అభి మానులు అధిక సంఖ్యలో పాల్గొని విజ యవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు గింజల నరసింహారెడ్డి వెల్లడించారు.

## యుద్ధ ప్రాతిపదికన వార్డులో డ్రైనేజీల శుభ్రం:

### కౌన్సిలర్ మాదినేని సునీత

వైరా టౌన్ మార్చి 3 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో మంగళవారం అవార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ డ్రైనేజ్ పూడిక పనులను మున్సిపల్ సిబ్బందితో ముమ్మరం చేశారు.పూర్తిస్థాయిలో డ్రైనేజీల్లో పేరుకుపోయిన పుడికలను యుద్ధ ప్రాతిపదికన ప్రతిరోజు తీయడం జరుగుతుందని ఆమె అన్నారు,వార్డులో ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ గజ్జల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సీతారాంపురంలో వివాహిత అదృశ్యం

ములకలపల్లి, మార్చి 03 (ప్రభాతవార్త):

ములకలపల్లి మండలం పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఓ వివాహిత అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన సున్నం మహాలక్ష్మి శ్రీ (28) ఈ నెల 1వ తేదీ ఆదివారం సాయంత్రం సుమారు 7:30 గంటల సమయంలో బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది. అయితే రాత్రి వరకు ఆమె తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికారు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం ములకలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్యా ప్రయత్నం

అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 03:



అశ్వాపురం మండలంలోని ఆనందపురం గ్రామానికి చెందిన బండారి పుల్లయ్య (సింహాద్రి )అనే వ్యక్తి మంగళవారం పురుగుమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. స్థానికులు వెంటనే 108 ద్వారా మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతున్నాడు..ఆత్మహత్య గల కారణాలు తెలియాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :




దుమ్ముగూడెం మండల పరిధిలోని గొప్ప గ్రామంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు వ్యక్తులకుతీవ్ర గాయాలయ్యాయి చింతకుప్ప గ్రామానికి చెందిన పోడియం వెంకటేష్ కుంజసాయి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా చింతకుప్ప గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి వారిరువురు కింద పడిపోయారు ఈ రోడ్డు ప్రమాదంలో పాయం వెంకటేష్ కు కాలు విరిగింది కుంజ సాయికి స్వల్ప గాయాలయ్యాయి క్షతగాత్రులను 108 ద్వారా దుమ్ముగూడెం పి హెచ్ సి కి తరలించగా అక్కడ ప్రాథమిక వైద్య చికిత్సలు నిర్వహించి అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు

## ప్రకృతి రంగులతో హోళీ జరుపుకోవడం ఆరోగ్యదాయకం

### కామేపల్లి ఏవో తారా దేవి

కామేపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో బుధవారం రంగుల పండుగ హోలీని ప్రజలు జరుపుకుంటారు.దీపావళి తర్వాత దేశవ్యాప్తంగా అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి.హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని అర్థం.పురాణాలు ఏం చెబుతున్నాయి...? హిరణ్య కశ్యపుని సోదరి హోలిక ప్రహ్లాదుని చంపబోయి తాను దహనమోతుంది.ఆ రాక్షసి చనిపోయిన రోజును పురస్కరించుకుని హోలీ పండుగను నిర్వహిస్తారని కొందరంటారు.ఇంకొందరు పాల్గుణ పౌర్ణమి నాడు కాముని పున్నమి పేరిట సంబురాలు జరుపుకుంటారు. సతీవియోగంతో విరాగిలో మారిన పరమేశ్వరుడికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన పార్వతితో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించారు. దీంతో పార్వతీదేవి పై పరమశివుడి దృష్టి నిలిచేలా చేయమని మన్మథుని సాయం తీసుకున్నారు. మన్మథుడు శివుడిపైకి పూల బాణాన్ని ప్రయోగించి తపోభంగం కలిగించాడు.తపో భంగంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపచేసిన రోజు కావడం వల్ల ఆ రోజు కామదహనం పేరుతో మన్మథుడి బొమ్మను గడ్డితో చేసి తగులబెడతారు. శాస్త్రీయ కారణాల గురించి చెప్పుకుఉంటే వసంత కాలంలో వాతావరణం చలి నుంచి వెడికి మారుతుంది. దీని వల్ల వైరల్ జ్వరం, జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతాయి.కొన్ని ఔషద మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతఉందనేది ఒక వాదన. కుంకుమ, పసుపు, బిల్వాలను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషధ వనమూలికలను తయారు చేస్తారు.తడి రంగుల కోసం, మోదుగ పువ్వుల్ని రాత్రంతా మరిగించి అవి పసుపు రంగులోకి మారేంత వరకు ఉంచుతారు.అది ఔషధ లక్షణాలు కలిగి ఉంటుంది. సహజమైన రంగు పొడులను చల్లుకోవడం వల్ల ఔషదంగా పనిచేస్తుందని అర్థం.ఆరోగ్యంను దృష్టిలో పెట్టుకొని కెమికల్స్ లేని రంగులతో మన పూర్వీకులు సూచించిన విధంగా సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవడం ఆరోగ్యదాయకం ఆనందమే... మనం ఆరోగ్యంగా ఉంటే రోజు పండుగనే అని మండల వ్యవసాయాధికారి బి. తారాదేవి మంగళవారం తెలిపారు.హోలీ వేడుకల్లో ప్రకృతి రంగులు వినియోగంతో ప్రయోజనాలు మెండుగా ఉన్నాయని పైగా ఆరోగ్యంతో పాటు ఆనందం కలుగుతుందన్నారు. రసాయనాల రంగుల వాడకంతో అనారోగ్యప రమైన సమస్యలు తలెత్తుతాయన్నారు. సహజ సిద్ధమైన రంగుల వాడకం అన్ని విధాల శ్రేయస్సు కరమన్నారు.









## కారేపల్లి లో అగ్నిప్రమాదం. పూరిల్లు దగ్ధం

కారేపల్లి మార్చి 3 ప్రభాతవార్త

సింగరేణి మండల కేంద్రంలోని ఇమ్మడి బజారులో మంగళవారం మధ్యాహ్నం రెడ్డి బోయిన ఈశ్వరయ్యకు చెందిన పూరిల్లు అగ్నిప్రమాదంలో



పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదు కానీ, ఇంట్లోని గృహోపకరణాలు పూర్తిగా అగ్గిపాలయ్యాయి స్థానికులు గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా ఆపివేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఇందిరమ్మ ఇల్లు చూడాలని స్థానికులు కోరుతున్నారు

## గంజాయి కేసులలో నిందితుడికి సంవత్సరం జైలు శిక్ష

ఖమ్మం లీగల్

పెనుబనకుల్లి మండలంనకుచెందిన బోయిన వెంకటరమణ కు గంజాయి కేసులలో సంవత్సరం జైలు శిక్ష తో పాటు 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.ఉమాదేవి మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ది 1142025 న వి. ఎం. బంజర పోలీసులు వాహనాలు ను తనిఖీలు నిర్వహించగా, నిందితుడు బస్టాండ్ వద్ద అనుమానస్పదంగా తిరుగుచుండగా అతనిని పట్టుకొని అతని చేతిలో ఉన్న బ్యాగును తనిఖీ చేయగా ఆ బ్యాగులో అక్రమంగా 1 కేజీ గంజాయి ఉంది.ఆ గంజాయిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, కోర్టులో చార్జ్షీట ధాఖలు చేయగా, అట్టి కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువు కావడంతో పై పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ బి. సైదులు , హోంగార్డు యం.డి ఆయుబ్ లు సహకరించారు.

## గూడ్స్ రైలు ఢీకొని వలస కూలి మృతి

చంద్రుగొం(ప్రభాతవార్త

గూడ్స్ రైలు ను ఢీకొని వలస కూలీ మృతి చెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో చోటుచేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చతిస్గడ్ జిల్లా గగన్పల్లికి చెందిన సోయం రాములు వయసు 50 సంవత్సరాలు బ్రతుకుతెరువు కోసం చంద్రగొండ మండలంలో మిర్చి పంటకు కూలీగా వచ్చి కూలి పనులు చేసుకుంటూ ఉండగా మంగళవారం ఉదయం వేకువజామున 6 గంటల ప్రాంతంలో పంట కోయుటకు బయలుదేరి ఆగి ఉన్న గూడ్స్ రైలు దాటుతుండగా వేరొక గూడ్స్ ట్రైన్ ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. చంద్రగొండ రైల్వే సిబ్బంది రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని రైల్వే పోలీసులు స్వాధీనపరచుకొని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం తరలించారు.



# తన అనుమతి లేకుండా తన పొలంలో అక్రమంగా జామాయిల్ కర్ర నరికించారు

**- విలేకరుల సమావేశంలో రైతు బూసిరెడ్డి శంకర్ రెడ్డి**

**- పోలీసులకు ఫిర్యాదు**





బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

సారపాక గ్రామ శివారులోని తన పొలంలో జామాయిల్ కర్రను అక్రమంగా తన అనుమతి లేకుండా ఓ గుత్తేదారు నరికించారని రైతు బూసి రెడ్డిశంకర్ రెడ్డి ఆరోపించారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగినేనిప్రోలు శివారులో ఉన్న రెండు ఎకరాల పొలంలో జామాయిల్ పంట ఉందని చూపిస్తూ, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఓ యువతి సారపాక కు చెందిన ఓ గుత్తేదారు ద్వారా ఐటీసీ రా మెటీరియల్స్ విభాగానికి అనుమతి కోసం దరఖాస్తు చేశారు. అయితే ఆ పొలంలో జామాయిల్ పంట లేకపోయినా, సంబంధిత అధికారులు పరిశీలన చేయకుండానే అనుమతులు మంజూరు చేశారని ఆరోపించారు. అనుమతి వచ్చిన అనంతరం జామాయిల్ కర్రను నరికింది మాత్రం సారపాక శివారులో తనకు చెందిన పొలం నుంచి అని శంకర్ రెడ్డి వాపోయారు. దీనిపై గుత్తేదారుని ప్రశ్నించగా, ఐటీసీ అధికారుల ప్రోత్సాహంతోనే వేరే పొలం నుంచి కట్ చేస్తున్నానని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. తాను అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ వినకుండా, నాగినేనిప్రోలు గ్రామానికి చెందిన హంస కుటుంబ సభ్యులతో కుమ్మక్కై కర్రను నరికి ఐటీసీకి అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ విషయం పై బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి విచారణ చేపడతామని ఎస్ఐ హామీ ఇచ్చినట్లు చెప్పారు. అలాగే ఈ విషయాన్ని ఐటీసీ రా మెటీరియల్స్ అధికారి శ్రీధర్, జనరల్ మేనేజర్ అమిత్ సింగ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇదే విషయమై ఐటిసి ఉన్నతాధికారుల కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అక్రమ అనుమతులు పొంది వేరే పొలం నుంచి కలప నరికిన గుత్తేదారుపై ఐటీసీ అధికారులు చర్యలు తీసుకుంటారా? లేక ఇలాంటి అక్రమాలను ప్రోత్సహిస్తారా? అని ప్రశ్నించారు. తనకు న్యాయం జరిగే వరకు పోరాడతానని పేర్కొన్నారు.

## తుర్రం జ్యోతికి మహిళా కీర్తిరత్న జాతీయ పురస్కారం

చర్ల, మార్చి3,( ప్రభాతవార్త ):



మండల పరిధిలోని తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు తుర్రం జ్యోతి మహిళా కీర్తిరత్న జాతీయ పురస్కారం (విమెన్ ఎక్సలెన్స్ అవార్డ్ 2026 ) అందుకున్నారు. మంగళవారం విజయవాడ లోని సర్వోత్తమ గ్రంథాలయం లో మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకొని శ్రీశ్రీ కళావేదిక అధ్వర్యంలో వైభవంగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం లో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా అవార్డు అందించారు కిరీటం పెట్టి శాలువాతో సత్కరించి మెమెంటో అందిజేసారు. ఈ సందర్భం గా తుర్రం జ్యోతి మాట్లడుతూ విద్యారంగం గిరిజన మహిళ అభివృద్ధి సేవా రంగం లో చేసిన కృషిని గుర్తించిన శ్రీశ్రీ కళావేదిక అవార్డును ఇవ్వడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అవార్డ్ కి ఎంపిక చేసిన సీఈఓ కత్తిమండ ప్రతాప్ జాతీయ అద్యక్షురాలు ఈశ్వరీభూషణం లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ జాతర

**- అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్న భక్తులు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :





దుమ్ముగూడెం మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో మంగళవారం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతరను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు తరతరాలుగా వెలిసిన గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర రెండు రోజులపాటు అచ్యుతాపురం గ్రామంలో నిర్వహించారు జాతర సందర్భంగా పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు ఊరేగింపుగా గ్రామ శివారు లో ఉన్న అమ్మవారికి పూజలు నిర్వహించారు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో డప్పు వాయిద్యాలు మేళతాళాలతో వెళ్ళి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేవరబాలలు పూజారులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా పర్ణశాల ఆలయం మూసివేత

**- సాయంత్రం ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమాలు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

చంద్రగ్రహణం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో నున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయాన్ని మంగళవారం అధికారులు మూసివేశారు ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ ఆరాధన ఆరగింపు తదితర కార్యక్రమాలు అనంతరం ఉదయం 8:30 గంటలకు ఆలయ అధికారులు ఆలయ తలుపులను మూసివేశారు చంద్రగ్రహణం అనంతరం సాయంత్రం ఏడు గంటల తరువాత ఆలయ తలుపులు తెరిచి ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమాలను చేపట్టారు




## పారిశుద్ధ్య కార్మికులతో కలిసి హోలీ సంబరాల్లో సర్పంచ్ రుక్మిణి

**చంద్రుగొండ ప్రభాతవార్త:** హోలీ పండుగను పునస్కరించుకొని చంద్రుగొండ గ్రామపంచాయతీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి హోలీ రంగులు చల్లుకొని ఒకరికొకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మంగళవారం హోలీ పండుగను పునస్కరించుకొని చంద్రుగొండ పారిశుద్ధ్య కార్మికులు సర్పంచ్ ఇంటికి వెళ్లి సర్పంచ్ రుక్మిణి వీరన్న దంపతులకు రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ దంపతులు కూడా పారిశుద్ధ్య కార్మికులకు హోలీ రంగులు పూసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ... హోలీ పండుగ ప్రతి ఒక్కరిలో స్నేహభావాన్ని పెంపొందిస్తుందన్నారు. భారతదేశంలో జరిగే పండుగలకు కులం, మతం, ప్రాంతం, భేదం, అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు



పండుగల్లో పాల్గొని తమ మతసామరస్యాన్ని చాటి చెప్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. హోలీ పండుగ నుంచి ప్రజల్లో ప్రశాంతి, చింతలను, దూరం చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా మండలంలోని హోలీ సంబరాలు యువత ఘనంగా నిర్వహించుకున్నారుఈ కార్యక్రమంలో పారిశుద్ధ్యం కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.




## భద్రాచలంలో సైబర్ మోసం కలకలం

**- ఎస్బీఐ యోనో పేరిట రిటైర్డ్ ఉద్యోగి ఖాతా ఖాళీ**

భద్రాచలం ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో సైబర్ మోసగాళ్ల దుశ్చర్య మరోసారి వెలుగులోకి వచ్చింది. బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి నమ్మబలికిన నేరగాళ్లు ఓ రిటైర్డ్ ఉద్యోగి ఖాతా నుంచి రూ.2 లక్షలు కాజేశారు. ఈ ఘటన స్థానికంగా ఆందోళనకు దారితీసింది. భద్రాచలమునకు చెందిన ఒక రిటైర్డ్ ఉద్యోగస్తునకు గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. తాను ఎస్బీఐ మెయిన్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నానని చెప్పి, మీ యోనో యాప్లో సాంకేతిక సమస్య ఉందని, వెంటనే అప్డేట్ చేయకపోతే ఖాతా నిలిచిపోతుందని హెచ్చరించాడు. సమస్య పరిష్కారం కోసం తాము పంపే లింక్ ద్వారా ఏపీకే (ఏపీకే) ఫైల్ను డౌన్లోడ్ చేయాలని సూచించాడు.

**- ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్‌తో ఫోన్ హ్యాక్**

క్షణాల్లో ఖాతా నుంచి రూ.2 లక్షలు డెబిట్బ్యాంకు అధికారులే అనుకుని బాధితుడు ఆ ఫైల్ను డౌన్లోడ్ చేశాడు. ఫలితంగా అతని మొబైల్ హ్యాక్కు గురై, విడతల వారీగా మొత్తం రూ.2 లక్షలు ఖాతా నుంచి డెబిట్ అయినట్లు మెసేజ్‌లు వచ్చాయి. వెంటనే మోసపోయానని గ్రహించిన బాధితుడు మంగళవారం పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పెరుగుతున్న సైబర్ మోసాలు – ప్రజలు అప్రమత్తం కావాలితెలియని లింక్‌లకు దూరంగా ఉండండిఇటీవలి కాలంలో బ్యాంకు అధికారుల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఏపీకే ఫైల్‌లు, రిమోట్ యాక్సెస్ యాప్‌లు పంపించి ఖాతాలను ఖాళీ చేస్తున్నారు.

**- సైబర్ మోసాలపై పోలీసులు పలు సూచనలు :**

బ్యాంకు అధికారులు ఎప్పుడూ ఫోన్ చేసి యాప్‌లు డౌన్‌లోడ్ చేయమని అడగరు. తెలియని వ్యక్తులు పంపే లింక్‌లు, ఏపీకే ఫైల్‌లు క్లిక్ చేయవద్దు. ఓటీపీ, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పవద్దు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి సైబర్ మోసాలను అడ్డుకోవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఊరువాడ హోలీ సంబరాలు

బూర్గంపహాడ్ ,మార్చి 03,,ప్రభాతవార్త:





హోలీ సందర్భంగా మంగళవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఊరువాడ హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మేడ ప్రసాద్, అదనపు ఎస్ఐ నాగబిక్షం, ట్రైనీ ఎస్ ఐ సింగ్ పోలీస్ కానిస్టేబుల్ మహిళా సిబ్బంది తదితరులు హోలీ వేడుకలు కుటుంబ సభ్యులతో రంగులు చల్లుకుంటూ ఆనందంగా జరుపుకున్నారు. గ్రామాల్లో యువత చిన్న పిల్లలు రంగులు చల్లుకుంటూ కేరింతలతో ఆనందంగా హోలీ జరుపుకున్నారు. సారపాక ప్రధాన కూడలిలో యువత పెద్ద ఎత్తున పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. గ్రామాల్లో, పలువురు మహిళలు నృత్యాలు చేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల నడుమ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.



# ప్రవేట్ బ్యాంకుల్లో గోల్డ్ లోన్ తీసుకున్నారా అయితే.. గోవిందా.. గోవిందా..

- బ్యాంకుల్లో పెట్టిన గోల్డ్ గోల్మాల్....
- గోల్డ్‌తో ఉడయించిన బ్యాంక్ ఉద్యోగి
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు
- ఆలస్యంగా వెలుగులోనికి



చంద్రుగొండ ప్రభాతవార్త :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో ఉన్న ఓ ప్రైవేట్ బ్యాంకులో పెట్టిన గోల్డ్ గోల్మాల్ జరిగినట్లు ఆలస్యంగా వేలుగులోనికి వచ్చిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది వివరాల్లోనికి వెళ్తే చంద్రుగొండ మండలంలోని ఉన్న ఓ ప్రైవేట్ బ్యాంకులో మిగిలిన బ్యాంకులు కంటే గోల్డ్ లోన్ గ్రాము కి ఎక్కువ డబ్బులు వస్తాయి అన్న ఆశతో మండలంలోని కొందరు గోల్డ్ లోన్ తీసుకునేందుకుఆ బ్యాంకు ను ఆశ్రయించారు అదే బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న ఒక ఉద్యోగిచెడు వ్యసనాలు తో పాటు ఆన్లైన్ గేమ్ లకు అలవాటు పడి అక్రమ సంపాదన వైపు అడుగులు వేస్తున్న తరుణంలో ఆర్బీఐ ఇచ్చిన అవకాశాన్ని అస్తరంగా మలుచుకుని ఆ ఉద్యోగి గోల్డ్ లోన్ తీసుకుని సంవత్సరం పూర్తి అయిన ప్రతి ఒక్కరు తమ గోల్డ్ ను విడిపించుకుని మరల పెట్టుకోవాలని ఆర్బీఐ నిబంధన అంటూ ఫోన్లు చేస్తూ గోల్డ్ లోన్ ఖాతాదారులను భయబ్రాంతులకు గురిచేస్తూ....కావాలి అంటే డబ్బులు నేనే సమకూరుస్తా మీరు వడ్డీ చెల్లిచీ సంతకాలు పెడితే చాలు అంటూ నమ్మించి చివరికి ఆయన చేతిలోనే బంగారం పెట్టే స్థాయికి ఖాతాదారుల ను మమేకం చేసుకొని ఆ ఉద్యోగి వద్దనే బంగారాన్ని ఉంచేలా సాకులు చెప్తూ గోల్డ్ లోన్ రుణాలు తానే చెల్లిస్తూ ఆ బంగారాన్ని తన వద్దనే ఉంచుకొని అదనంగా వేరే బ్యాంకుల్లో పెట్టేందుకు తమ బ్యాంకులో ఆన్లైన్ సేవలు పనిచేయడం లేదంటూ రోజులు గడుపుతూ కొన్ని రోజుల తర్వాత లోను పెట్టానులే కావాలంటే స్లిప్ నా వద్దనే ఉంది మీరు వచ్చి అడిగితే ఇస్తా అంటూ చెప్పుకుంటూ మండలంలో పదుల సంఖ్యలో గోల్డ్ లోన్ బాధితుల నుండి దాదాపు 30 నుండి 40 తులాలకు పైగా బంగారాన్ని కాజేసి నట్లు ఆరోపణలు వినబడుచున్నాయి ఆ బ్యాంకు నుండి గత నాలుగు ఐదు నెలల క్రితమే వెళ్లిపోగా మండలంలోని కొందరు గోల్డ్ విడిపించుకునేందుకు బ్యాంకుకు రాగా అసలు నిజాలు వెలుగులోనికి వచ్చాయి మీరిచ్చిన గోల్డ్ లేదు ఆ టైంలో ఉన్న ఉద్యోగి లేడు అంటూ ఉన్న సిబ్బంది చెప్పేయడంతో బిత్తర పోయిన గోల్డ్ లోన్ బాధితులు ఉద్యోగ కి ఫోన్ చేయగా స్పందించకపోవడంతో ఇంటికెళ్లి కలవడంతో కుటుంబ సభ్యులు మావాడు ఆన్లైన్ గేములకు అలవాటు పడి మిమ్మల్ని మోసం చేసిన మాట వాస్తవమే అంటూ కొందరు కి సెటిల్ చేసినట్లు సమాచారం ఈ మధ్యకాలంలో మరికొందరు అదే బాటలో ఆ ఉద్యోగి ఇంటికి వెళ్లి చూడగా ఇంటికి తాళం వేసి ఉండటంతో పాటు ఆ ఉద్యోగి ఫోన్ కి స్పందించకపోవడంతో గత రెండు రోజుల క్రితం గానుగపాడు గ్రామానికి చెందిన అశోక్ అనే బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది .బ్యాంకులో గోల్డ్ గోల్ మాల్ పై ప్రభాతవార్త ఆరా తీయగా చంద్రుగొండ మండలంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన అనిల్ కి చెందిన తులనికి పైగా బంగారం.... అలానే అదే గ్రామానికి చెందిన విజయ్ అనే వ్యక్తికి చెందిన నాలుగున్నర తులాలు బంగారం..... అలానే రావికంపాడు గ్రామానికి చెంది వీరభద్రం మూడు తులాల బంగారం..... గానుగపాడు గ్రామానికి చెందిన సురేష్ కి చెందిన మూడు తులాలు బంగారం అదే గ్రామానికి చెందిన అశోక్ ధి .తులం బంగారం గోల్మాల్ జరిగినట్లు వెలుగులోనికి వచ్చాయి .ఇంకా వెలుగులోనికి రానివి ఎన్నున్నాయో అనే క్రమంలో అదే బ్యాంకు సిబ్బందిని సంప్రదించగా మొదటిగా బాధితులు తెలుసుకోవాల్సింది అతను బ్యాంకు సిబ్బంది కాదు ఔట్ స్టోర్ ఉద్యోగి ఆయన్ని గుడ్డిగా నమ్మి బంగారం ఇవ్వటం వల్లనే ఈ గోల్మాల్ జరిగినట్లు చెప్పుకొస్తున్నారు ఆయన ప్రస్తుతం బ్యాంకులో పని చేయడం లేదు ఇకపోతే అతన్ని ఎప్పుడో తొలగించడం జరిగింది అని చెప్పుకొస్తున్నా మాటలు పొంతన లేకపోవడంతో ఆ బ్యాంకులో అతను ఒక్కడేనా ఇంకా అందరూ ఇలానే ఉన్నారా అని లోతుగా ఆరా తీయగా ఆశ్చర్యపోయే నిజాలు బయటపడ్డాయి .అదే బ్యాంకులో గతంలో పనిచేసి వేరే బ్రాంచికి వెళ్లిన అసిస్టెంట్ మేనేజర్ అంతర జాతీయ సైబర్ నేరగాళ్లతో సంబంధాలు ఏర్పరచుకొని మొన్న సత్తుపల్లిలో 549 కోట్ల రూపాయలు కొట్టేసిన వారిలో చంద్రుగొండ కి చెందిన పట్టుబడ్డ సైబర్ ముఠా ఐదుగురికి చంద్రుగొండ లో విధులు నిర్వహిస్తున్న సమయంలో నిబంధనలకు విరుద్ధంగా కరెంట్ అకౌంట్స్ ఓపెన్ చేసి పరోక్షంగా సైబర్ నేరగాళ్లకు సహకరించాడు అన్న సమాచారంతో అతని కూడా అరెస్ట్ చేసినట్లు సమాచారం అదే బ్యాంకులో పనిచేసే ఉద్యోగులుల లో గోల్డ్ గోల్డ్ మాల్ లోమరికొందరు ఉన్నట్లు గుసగుసలు వినబడుచున్నాయి .నిజాలు వెలుగులోనికి రావాలంటే ఆ బ్యాంకులో గోల్డ్ తీసుకున్న వారు రెన్యువల్ చేసుకుంటే ఇంకా ఎందరో బాధితులు బయటపడునున్నట్లు తెలుస్తుంది .ఏది ఏమైనా ప్రవేట్ బ్యాంకుల కంటే ప్రభుత్వ బ్యాంకులో నే బంగారానికి భద్రత ఉంటుంది కావున వీలైనంతవరకు ప్రభుత్వ బ్యాంకులను ఉపయోగించుకోవడం మంచిదని పలువురు మేధావులు అంటున్నారు.

- ప్రవేట్ బ్యాంకులో గోల్డ్ పెడితే మాయం చేశారు
- బాధితుడు టీ.అశోక్

చంద్రుగొండలో ఉన్న ప్రైవేట్ బ్యాంకులో గత సంవత్సరం గోల్డ్ లోన్ తీసుకుని సంవత్సరం పూర్తి కావడంతో అదే బ్యాంకులో ఉద్యోగి ఫోన్ చేసి నీ గోల్డ్ రెన్యువల్ చేయించుకోవాలి లేకుంటే వేలం వేయడం జరుగుతుంది అంటూ లోన్ పూర్తిగా కట్టి రెన్యువల్ చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో అంత అమౌంట్ ప్రస్తుతం నా దగ్గర ఇప్పుడు లేదనడంతో కావాలంటే నేను సర్దుబాటు చేస్తా వడ్డీ కట్టి సంతకాలు పేడితే చాలు మిగతాదంతా నేను చూసుకుంటా అంటూ నమ్మించాడు అన్నట్లుగానే లోన్ రెన్యువల్ సమయంలో నేనెల్లి బ్యాంకులో సంతకాలు చేయమంటే చేశా బంగారం అతను వద్దనే ఉంది డబ్బులు తనే కట్టడంతో నేను అడగలేకపోయాను తెల్లవారి లోను పెట్టాలని ఫోన్ చేయగా ఆన్లైన్ పనిచేయడం లేదంటూ రోజులు గడిపిన ఆయన నేను పెట్టానులే అంటూ మరో రెండు రోజుల తర్వాత చెప్పి నేను స్లిప్పు అడగగా నా వద్దనే ఉంది నేను ఇస్తాలే అంటూ చెప్పడంతో నమ్మాను. ఈ మధ్యకాలంలో గోల్డ్ రేటు పెరగడంతో కాస్త డబ్బులు వస్తాయన్న ఆశతో బ్యాంకుకు కెళ్ళి నా పేరు పై గోల్డ్ లోన్ ఉన్నది చూడాలని చెప్పగా అసలు నీ పేరు పై గోల్డ్ లోను లేదు అన్నారు వెంటనే ఆ ఉద్యోగి ఎక్కడ అడగగా అతను మానేసి మూడు నెలలు పైగా అయిందంటూ తెలపడంతో అతనికిఫోన్ చేయగా గోల్డ్ నా పేరు పై పెట్టాను కాస్త సమయం ఇస్తే విడిపిస్తా అంటూ కాలం వెళ్ళదిస్తూ చివరికి ఫోన్ స్విచాఫ్ చేయడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు నేనే కాదుఇంకా చంద్రుగొండలో మరికొందరు త్వరలోనే పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టేందుకు తనుని సంప్రదించినట్లు తెలిపాడు ఆ బ్యాంకులో పెట్టిన బంగారానికి భరోసా లేదని తెలుస్తుంది అలానే బ్యాంకసిబ్బందిపై చర్యలు తీసుకొని తమ బంగారాన్ని ఇప్పించాలని కోరినారు.

- ఇదే విషయంపై స్థానిక ఎస్సై శివరామకృష్ణ ను వివరణ కోరగా...



చంద్రుగొండ లోనే ప్రైవేట్ బ్యాంకులో గోల్డ్ మాయం చేశారని ఫిర్యాదు అందిన మాట వాస్తవమే అన్నారు త్వరలో ఫిర్యాదు దారిని పిలిపించి పూర్తి వివరాలు తెలుసుకొని తెలుపుతా అంటూ తెలిపారు.

## పాండురంగాపురం తండాలో ఉట్టిపడిన లంబాడా సంప్రదాయం...

**పాల్వంచ టౌన్, మార్చి 3 ప్రభాతవార్త:** పాల్వంచ మండల పరిధిలోని పాండురంగాపురం తండాలో సోమవారం సాయంత్రం గ్రామస్తులు ఏకగ్రీవంగా నాయక్-కార్భారి వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాల సాధనలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. నాయక్‌గా బానోతు రవి నాయక్,కార్భారిగా గుగులోత్ బాలు నాయక్‌ను గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ బానోతు వీరు నాయక్, బంజారా ఆధ్యాత్మిక గురువు గణేష్ మహారాజ్ హాజరై మాట్లాడారు.బంజారా సంస్కృతి,సంప్రదాయాలు ప్రత్యేకమైనవని,ఐక్యతకు ప్రతీకగా ప్రతి తండాలో నాయక్-కార్భారి వ్యవస్థ ఉండేదని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ కాలంలో బంజారాలు దేశవ్యాప్తంగా వలసలు వెళ్తూ జీవించేవారని,వారిని ఒకేచోట తండాలుగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవించాలనే దిశగా సేవాలాల్ మహారాజ్ చైతన్యపరిచారని పేర్కొన్నారు.గ్రామం లేదా కుటుంబంలో ఏదైనా సమస్య తలెత్తినప్పుడు బయటకు వెళ్లకుండా,పోలీస్ స్టేషన్‌లు లేదా కోర్టుల చుట్టూ తిరగకుండా ముందుగా నాయక్-కార్భారిల ద్వారా పరిష్కరించుకునే విధానాన్ని అప్పట్లోనే ప్రవేశపెట్టారని వివరించారు.తెలంగాణలో మళ్లీ నాయక్-కార్భారి వ్యవస్థ పునరుద్ధరణ కావడం శుభపరిణామమని,ఇటీవల రూపుల తండాలో కూడా ఈ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పుడు పాండురంగాపురం తండా తీసుకున్న నిర్ణయం ఇతర తండాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి ంచారు. ప్రతి ఏడాది ప్రతి తండాలో సేవాలాల్ మహారాజ్ భోగ్ బండారు కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు.



## ప్రకృతి ఒడిలో... వన్య ప్రాణులను కాపాడుదాం

- ఘనంగా ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం
- మండల కేంద్రంలో ర్యాలీ తీసిన ఫారెస్ట్ సిబ్బంది
- నాలుగు రేంజ్ పరిధిలో ఫారెస్ట్ సిబ్బందికి ప్రజలకు అవగాహన
- డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ ఎఫ్ డి ఓ బాబు

**ఆళ్లపల్లి మార్చి 03 ప్రభాతవార్త:** ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ ఎఫ్ డి ఓ కిన్నెరసాని బాబు నాలుగు రేంజ్ ఎఫ్ఆర్ఓ ల ఆధ్వర్యంలో ఫారెస్ట్ సిబ్బందితో మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ అడవులు ఉండటం వలన భూమి మీద ఉన్నటువంటి మానవాళికి సకల ప్రాణకోటికి ఈ ప్రకృతి నుండి ప్రాణవాయువును అందిస్తుందని ఈ పకృతి లేకపోతే సకల ప్రాణకోటికి ప్రాణాలకే ముప్పు వచ్చే ప్రమాదం పొంచి ఉందని ఉంటుందని అలాంటి ప్రాణవాయువును ప్రకృతి అందాలతో ఉన్నటువంటి అడవిని అందులో ఉన్నటువంటి వన్యప్రాణులను కాపాడుకునే బాధ్యత ఒక ఫారెస్ట్ అధికారులు సిబ్బందితోనే కాదని ఇక్కడ ప్రతి ఒక్క మానవాళిపై ఆధారపడి ఉన్నదని అన్నారు. ఇలాంటి పకృతి వనాన్ని తీసేసుకుంటపోతే రేపటి భవిష్యత్తు తరాలకు కనీసం పకృతి ఇచ్చే గాలిని పీల్చుకోవడాన్ని కూడా అవకాశం ఉండదని ఈ పకృతి ఒడిలో ఉన్న వన్యప్రాణులను కాపాడుకోవాలని వన్యప్రాణులను వేటాడిన ప్రాణాలు తీసిన చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫారెస్ట్ పరిధిలో ఇంత ముందు నుండె పోడు భూములు చేసుకున్నటటువంటి వారికి అందరికీ పట్టాలు ఇచ్చామని ఇకపై ఆ భూములను దాటి అడవిలో ఉన్న చెట్లను ఏ ఒక్క చెట్టును నరికిన ప్రభుత్వం వారికున్న పట్టాను తొలగించడమే కాకుండా ప్రభుత్వ నుంచి వచ్చే పథకాలన్నీ కూడా రద్దవుతాయని అటవీలో ఉన్న వన్యప్రాణులను వేటాడిన వాటి ప్రాణాలు తీసిన చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వాటిని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉన్నదని వచ్చేది ఎండాకాలం ఈ పకృతిలో నిప్పంటుకునే అవకాశాలు ఉంటాయని కాబట్టి అటవీలో ఎక్కడ నిప్పు ఏర్పడ్డ మా దృష్టికి తీసుకురావాలని గతంలో గ్రామాలలో ఫారెస్ట్ కు సంబంధించిన విఎస్ఎస్ కమిటీలు ఉండేవని అవి మళ్లీ పునరావృతం చేస్తున్నామని మళ్లీ గ్రామాలలో వి ఎస్ఎస్ కమిటీలు ఏర్పాటు చేసి కమిటీలకు వచ్చే ఫారెస్ట్ పండ్ సగభాగం వారికి ఇవ్వడం జరుగుతుందని ఫారెస్ట్ నుంచి వచ్చే పండ్ విఎస్ ఎస్ కమిటీ ద్వారా అటవిలో జరిగే పనులకు ఉపయోగపడుతుందని త్వరలోనే కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆళ్లపల్లి రేంజ్ ఎఫ్ఆర్ఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో అటవీ అభివృద్ధి అడవుల రక్షణ పై విద్యార్థుల విద్యార్థులకు వ్యాచారచన పోటీలు ఏర్పాటు చేసి ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు రేంజ్ ఎఫ్ ఆర్ ఓ లు జెశ్వంత్ ప్రసాద్, కిరణ్ కుమార్, యానంబైల్ ఎఫ్ఆర్ఓ కవితా మాధురి చాతకొండ ఎఫ్ఆర్ఓ కనకమ్మ నూతన సర్పంచులు మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య మాజీ ఎంపీపీ పెనగట్ల పాపారావు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హోలీ వేడుకలు...

**- రంగులు చల్లుకొని సంబురాలు...**

కొత్తగూడెం, మార్చి 3 ప్రభాతవార్త:



జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో మంగళవారం హోలీ సంబురాలు ఘనంగా జరిగాయి. హోలీ పండుగ సందర్భంగా యువతీ యువకులు రంగులతో ముంచెత్తారు. యువతీ యువకులు రంగులు జల్లుకుంటూ సంబరంగా వేడుకలు చేసుకున్నా రు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు. యువత రంగులు జల్లుకుని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విద్యార్థుల రంగులు జల్లుకొని ఆనందగా వేడుకలను ఆస్వాదించారు. సిటీలో పలు ప్రాంతాల్లో హోలీ ఈవెంట్స్ నిర్వహిస్తున్నారు. డీజేల హోరు, బ్యాండ్ బాజాతో యువత సందడి చేస్తుంది. హోటల్స్, కన్వెన్షన్ సెంటర్స్, రిసార్ట్స్, గ్రౌండ్స్‌లో హోలీ వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశారు. డిఫరెంట్ థీమ్స్‌తో ఈవెంట్



ఆర్గనైజర్స్ ప్లాన్ చేస్తున్నారు. హోలీ సందర్భంగా పోలీసులు ఆంక్షలు విధించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మద్యం షాపులు మూసివేస్తునట్లు పోలీసులు తెలిపారు. రోడ్లపై గుంపులుగా తిరగొద్దని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. వాహనదారులపై రంగులు జల్లొద్దని పోలీసులు సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.







## గణేష్ టెంపుల్ తలుపులు మూసివేత

కొత్తగూడెం టౌన్, మార్చి 3 ప్రభాతవార్త:



సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా కొత్తగూడెం ఎంజీ రోడ్డు లోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం తలుపులను ఆలయ అర్చకులు మూసివేశారు. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల నుండి సాయంత్రం 6.49 గంటల వరకు చంద్ర గ్రహణం ఉంటుందని ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 7 గంటల నుండి బుధవారం ఉదయం ఏడు గంటల వరకు దేవాలయము మూసి వేయబడుతుందని భక్తులు ఈ విషయాన్ని గమనించాలని వారు కోరారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు ఆలయం తెరిచి సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించి ఉదయం 7 గంటల నుండి భక్తులకు యధావిధిగా తీర్థ ప్రసాద దర్శన పూజారి కార్యక్రమాలు నిర్వహించబడుతుందని వెల్లడించారు.



# మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకుందాం...

**- ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతున్న ఇఫ్తార్...**

**- రంజాన్ మాస స్ఫూర్తితో రాగద్వేషాలు దూరం చేసుకోవాలి...**

**- జామ మసీదులో ఇఫ్తార్‌కు హాజరైన ఎమ్మెల్యే కూనంనేని**

పాల్వంచ టౌన్, మార్చి 3 ప్రభాతవార్త:



మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, అందుకు పండుగలు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని జామ మసీదులో ఇఫ్తార్ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక నమాజు అనంతరం ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతాభావం పెంచుతున్నాయని అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సమాజంలో శాంతిని నెలకొల్పుతుందని, ప్రజల, కులాలు, మతాల మధ్య గద్వేషాలను దూరం చేస్తుందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టిన కఠినమైన ఉపవాస దీక్షలు వారి కుటుంబాలతో పాటు సమాజంలో శాంతిని, ప్రేమను నెలకొల్పడానికి, సోదర భావం, దాతృత్వాన్ని పెంచడానికి దోహదపడుతుందని, ప్రజాస్వామ్య దేశంలో కులమతాలకతీతంగా మతసామరస్యాన్ని చాటి చెబుతోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికోసం, ప్రజలకు కావాల్సి న మౌలిక వసతులకు తాను చేస్తున్న కృషికి ప్రజలు, అధికారులు సహకరించి మరింతగా ప్రోత్స హించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మున్సి పల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ముస్లిం మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు ఇట్టి వెంకట్రావు, గౌతమి కృష్ణ, వల్లపు యాకయ్య, గిరి, ఉప్పుశెట్టి రాకేష్, వెంకటరత్నం, కర్రు రమేష్, మస్తాన్, ఆదినారాయణ, దినేష్, రామాచారి, అల్లి వెంకటేశ్వర్లు, బీమా నాయక్, వెంకటేశ్వర్లు, లాల్ పాషా, మసీదు పెద్దలు ఫయాజ్, అబిద్, అక్బర్, మస్తాన్, గౌస్, కుర్షిద్, ముత్తు జాలి, కురిషి, రషీద్, రెహమాన్, గౌస్, అంజద్, పాల్గొన్నారు.

## ముస్లిం సమాజం విద్యలో రాణించాలి

**- జ్ఞాన సమపార్జన చేయాలి : మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి**

**కొత్తగూడెం టౌన్, మార్చి 3 ప్రభాతవార్త:** చుంచుపల్లి మండలం



విద్యానగర్ సమీపంలోని రామాంజనేయ కాలనీ మస్జిద్ హాజీ ఇఫ్తార్ విందులో రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, సీనియర్ పాత్రికేయులు అబ్దుల్ వహాబ్ చుంచుపల్లి మండల మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ అరీఫ్ ఖాన్,మస్జిద్ హాజీ సదర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.మసీదు అభివృద్ధి కి సహాయ సహకారాలు అందిస్తామని,ముస్లిం లు విద్యాపరంగా అభివృద్ధి సాధిస్తే సామజికంగా అభివృద్ధి చెందుతారని నయీమ్ ఖురేషి అన్నారు. ధార్మికవిద్య తో పాటు, సాధారణ విద్య కూడా ఎంతో అవసరం అన్నారు. శక్తి కి ప్రతి రూపం జ్ఞానమే అన్నారు. కార్యక్రమం అనంతరం నయీమ్ ఖురేషి ని మసీదు బాధ్యులు శాలువాతో సత్కరించారు.



# కార్మిక వాడల్లో హోలీ వేడుకలు...

రుద్రంపూర్, మార్చి 3 ప్రభాతవార్త:





కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్, ధన్బాద్, గౌతంపుర్ లో మంగళవారం హోలీ వేడుకలు నిర్వహించారు. చిన్న పెద్ద అందరు కలిసి హోలీకా దహనం చేసి అందరు రంగులు చల్లుకున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. డిజె పాటలకు యూత్ స్టెప్పులేశారు.

# గ్రావిటీ స్కూల్లో హోలీ సంబరాలు

టేకులపల్లి మార్చి 3 ప్రభాతవార్త :

టేకులపల్లి మండల కేంద్రంలోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు కులం మతం ప్రాంతీయం తేడా లేకుండా చెడుపై మంచి జరుపుకునే విషయమే హోలీ పర్వదినం అని గ్రావిటీ స్కూల్ కరస్పాండెంట్ బోడ పుణ్య నాయక్ తెలిపారు



# ఉపాధ్యాయ సమస్యలపై సంఘాలు సమిష్టిగా పోరాడాలి

**- బాధ్యతతో ఉద్యోగం చేస్తే ప్రజల్లో గౌరవం**

**- ఎంఈఓ ప్రభాకర్‌కు పౌర సన్మానంలో ప్రముఖులు**



**మధిర మార్చి 3 ప్రభాతవార్త:**
ఉన్నతమైనఉపాధ్యాయ వృత్తి లో బాధ్యత ఐతమైన విధి నిర్వహణలు చేసిన వారికి ప్రజల్లో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ప్రముఖులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజకీయ పార్టీల ప్రముఖులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దెందుకూరు శ్రీరస్తు కళ్యాణమండపంలో ఇటీవల పదవీ విరమణ చేసిన మండల విద్యాశాఖ అధికారి యరమదాసు ప్రభాకర్ కు మధిర ప్రైవేటు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పౌర సన్మానాన్ని ఏర్పాటు చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల డివిజన్ కమిటీ బాధ్యులు సూర్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ 13 ఏళ్ల కాలంగా ఈ ప్రాంతంలో మధిర ఎరుపాలెం బోనకల్ మండలాలకు ఎంఈఓ గా హెచ్ఎంగా సేవలందించిన ప్రభాకర్ ఉపాధ్యాయ ఉద్యోగ రాజకీయ వర్గాల్లో తనకంటూ ఒక సౌమ్యమైన స్నేహబంధాలను నెలకొల్పు కోవడం ద్వారా తన ఉద్యోగానికి బాధ్యతలకు గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక కౌన్సిలర్ గా సతీమణి చారులత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అవకాశం కల్పించడం ఎంఈఓ గా ఆయన నిర్వహించిన నిస్వార్థ సేవలకు లభించిన గౌరవమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవమైనదని భావితరాలకు సృష్టించే మానవ వనరులను అందించే గురుతర బాధ్యత కలిగిన ఉపాధ్యాయ లు చిన్నచిన్న వివాదాలను బహిరంగ పరుచుకోవడం ద్వారా సమాజంలో వృత్తిచులకనగా మారే అవకాశాలు ఉన్నాయని దీనిపై దృష్టి సారించాలని అన్నారు. సంఘాలు ఉపాధ్యాయుల సమస్యలపై సంఘటిత పోరాటాలకు ఐక్యంగా నిలవాలి తప్ప వ్యక్తిత్వ ప్రయోజనాలకు ఉపాధ్యాయులు అవకాశం ఇవ్వరాదని హితవు పలికారు. విద్యార్థుల ఉన్నతి కోసం ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకునే స్థాయిలో విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు దోహదపడాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా యరమదాసు ప్రభాకర్ చారులత దంపతులను ఘనంగా సన్మానించారు. మధిర ప్రాంతంలో 22 ఏళ్ల పాటు తన నిర్వహించిన ఉపాధ్యాయ ఉద్యోగ బాధ్యతల్లో తనకు సహకరించిన ప్రతి ఒక్క సహచర ఉపాధ్యాయులకు నాయకులకు అధికారులకు ప్రజానీకానికి ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖులు ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ డాక్టర్ వాకిరెడ్డి రామనాథం సూరంశెట్టి కిషోర్ పాటిబండ్ల సత్యంబాబు మిర్యాల రమణ గుప్తా చావా వేణు, బెజవాడ రవిబాబుమున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం, కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆర్. రంగారావు బ్రహ్మారెడ్డి విజయ్, ఎర్రమల కోటరెడ్డి, కృష్ణమోహన్ వెంగళరావు తాళ్లూరు వేణు అబ్రహం రామ బ్రహ్మాచారి మందయ్య శీలంప్రతాపరెడ్డి దండెం సత్యనారాయణ రెడ్డి, ప్రైవేట్ స్కూల్ టీచర్స్ డివిజన్ నాయకులు శీలం వెంకటరెడ్డి విద్యాలత, బట్టఅంజన్ బాబు జల్లా కృష్ణారావు మధుసూదన్ రెడ్డి ఎంఈఓ లుదామోదర్ ప్రసాద్ దామల పుల్లయ్య మోహన్ రావు బి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసిలో భారీ స్కామ్..

**- ఏజెంట్ల కక్కుర్తి**

**- బ్రతికుండగానే "చంపేసి" కోట్లు కొల్లగొట్టిన వైనం**

**- ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన అధికారులు ఎవ్వరు...?**

**- తిలా పాపం తలా పిడికెడా..?**




**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 03;**
భద్రాచలం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో సినీ ఫక్కీలో జరిగిన అశ్వాపురం మండలానికి సంబంధించిన ఓ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. నిరుపేదలు, అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతూ అశ్వాపురం ప్రాంతానికి చెందిన కొందరు కేటుగాళ్లు ఏకంగా రూ. 1.52 కోట్లను కాజేశారు. బతికున్న వ్యక్తులను చనిపోయినట్లుగా చిత్రీకరించి, నకిలీ పత్రాలతో క్లెయిమ్లు పొందిన ఈ ఘరానా మోసం స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది.

**- మోసం జరిగిందిలా..**

అశ్వాపురం మండలానికి చెందిన సీతారాంపురం గ్రామానికి చెందిన ఇద్దరు ఎల్ఐసి ఏజెంట్లు మరికొంతమంది ఒక ముఠాగా ఏర్పడి, ఎల్ఐసి నిబంధనల్లోని లొసుగులను ఆసరాగా చేసుకున్నారు. ఎంపిక చేసిన కొంతమంది వ్యక్తుల పేరిట పాలసీలు తీసుకుని, వారు చనిపోయారంటూ తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలను ఏజెంట్లు సృష్టించారు. బీమా చెల్లింపులో క్షేత్రస్థాయిలో విచారణ చేయాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో, ఈ కేటుగాళ్లు సులభంగా కోటిన్నర రూపాయలకు పైగా సొమ్మును డ్రా చేసుకున్నారు.

**- నిద్రలేచిన అధికారులు, పోలీసులకు ఫిర్యాదు**

అంతా అయిపోయి, ఖజానా ఖాళీ అయ్యాక గానీ ఎల్ఐసి బ్రాంచ్ నిర్వాహకులకు విషయం బోధపడలేదు. అంతర్గత తనిఖీల్లో ఈ అక్రమాలు బయటపడటంతో లబోదిబోమంటూ వారు పోలీసులను ఆశ్రయించారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఇంత భారీ మొత్తంలో నగదు పక్కదారి పడుతున్నా ఉన్నతాధికారులు ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలు భద్రాచలం బ్రాంచ్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతుండటంతో పాలసీదారుల్లో ఆందోళన మొదలైంది. బ్రాంచ్ అధికారుల సహకారం లేకుండా ఇంత పెద్ద మొత్తంలో స్కామ్ జరగడం సాధ్యమేనా అని నకిలీ పత్రాలను వెరిఫై చేయడంలో సిబ్బంది ఎందుకు విఫలమయ్యారని, సాధారణ ప్రజలకు క్లెయిమ్ రావాలంటే నెలల తరబడి తిప్పించే అధికారులు, ఈ కేటుగాళ్లకు ఎలా సహకరించారు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యుల సొమ్ముకు భద్రత కల్పించాల్సిన సంస్థలో ఇలాంటి "ఘరానా మోసాలు" చోటుచేసుకోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- కేటుగాళ్లకు సహకరించిందెవరు..?**

ఒక ధృవీకరణ పత్రం రావాలంటేనే సవా లక్ష విచారణలు, నోటీస్ బోర్డులలో పెట్టి ధృవీకరణ పత్రాలు ఇచ్చే అధికారులు, అలవోకగా బ్రతికున్న మనిషి చనిపోయాడు అని ధ్రువీకరణ పత్రం ఎలా ఇచ్చారు. ఇందులో ఎన్ని మతలబులు దాగున్నాయి. సంస్థాగతంగా విచారణ చేయాల్సిన ఎల్ఐసి అధికారులు ఎటువంటి విచారణ లేకుండా నామినీల ఎకౌంట్లో ఎలా బీమా పైసలు జమ చేశారు అనేటివి అంతుచిక్కని ప్రశ్నలుగా మిగిలాయి. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన అధికారుల దగ్గర నుండి ఇన్సూరెన్స్ ఆఫీసులో ఫైల్ కదిలించే అధికారుల దాకా ముడుపులు ముట్టాయా అనే అనుమానం కూడా లేకపోలేదు. ఏది ఏమైనా ఉన్నత స్థాయి అధికారులు సమగ్ర విచారణ జరిపి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం "హెల్త్ మిషన్ - 100 డేస్ క్యాంపెయిన్"

- డిఎమ్ అండ్ హెచ్ఓ తుకారాం రాథోడ్

**కొత్తగూడెం టౌన్, మార్చి 3 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా రూపొందించిన "హెల్త్ మిషన్ - 100 డేస్ క్యాంపెయిన్" కార్యక్రమం ఈనెల 4 నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించబడుతుందని జిల్లా వైద్య అధికారి తుకారాం రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధికారి ఆధ్వర్యంలో దశల వారీగా అమలు చేయబడుతుందని చెప్పారు. ఒకటవ దశ - I (1-30 రోజులు)ఈనెల 4 నుంచి 31 తేదీ వరకు జిల్లాలోని అన్ని పిహెచ్సిలు, యూపిహెచ్సీ లు 6 మంది నిపుణుల సేవలు అందుబాటులో ఉంటాని, శిశు వైద్యుడు, స్త్రీ రోగ నిపుణుడు, జనరల్ ఫిజీషియన్, దంత వైద్యుడు, కంటి నిపుణుడు, ఎముకల వైద్య నిపుణుడు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను ఆర్బీఎస్కె బృందాలు సందర్శిస్తాయి. విద్యార్థులకు 3 మంది నిపుణుల ద్వారా స్క్రీనింగ్, కౌన్సిలింగ్ ఉంటుందని చెప్పారు. రెండవ దశ - (31-45 రోజులు ఉంటుందని, ఏప్రిల్ 1 నుంచి 15 వ తేదీ వరకు ఆసాంక్రమిక వ్యాధుల (నాన్‌కమ్యూనికేల్ డిసీస్స్) స్క్రీనింగ్, చికిత్స, రిఫరల్ , ఫాలోఅప్, క్యాన్సర్ రిజిస్ట్రీ ఏర్పాటు, డీసీసీసీ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్, చికిత్స, రిఫరల్ మరియు ఫాలోఅప్ కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. మూడోవ దశ - III (46-75 రోజులు) ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు ఉంటుంది.




# బోనకల్ పంచాయతీ ఆధ్వర్యంలో కోతులను పట్టించారు

- ఉప సర్పంచ్ బానోతు కొండను అభినందిస్తున్న గ్రామ ప్రజలు



**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మైన బోనకల్ కోతుల బీభత్సం రోజురోజుకీ పెరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే. కోతులు గ్రామంలోని ప్రజలను భయం బ్రాంతులకు గురి చేస్తున్నాయని బోనకల్ గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లగా బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి ఉపసర్పంచ్ బానోతు కొండ వార్డు నెంబర్లు వెంటనే స్పందించి బోనకల్ సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో కోతులను పట్టే వారిని పిలిపించారు. మంగళవారం బోనకల్ గ్రామంలో కోతులను పట్టడం ప్రారంభించారు. ఈ సందర్భంగా బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ కొండ మాట్లాడుతూ కోతులను పట్టించడం చాలా ఖర్చుతో కూడుకున్నదని ఈ ఖర్చు పంచాయతీ ఖర్చు కింద రాదని గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను మరియు వారి అభ్యర్థన మేరకు కోతులను పట్టించడం జరిగిందన్నారు , ఇది భారీ ఖర్చుతో కూడుకున్న కార్యక్రమమని కావున ఈ విషయాన్ని ప్రజలు గమనించి విస్తృతంగా విరాళాలు అందించి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, తెల్లాకుల శ్రీనివాసరావు, మోర్ల శ్రీనివాసరావు, తేళ్లూరి రమేష్, మరీదు శివ, అంతోటి రవి ప్రసాద్, యార్లగడ్డ రమేష్, జరపల శివకృష్ణ, ఎస్.కె బాజీ, వార్డు నెంబర్లు మరీదు శేషు, అంతోటి శ్రీను, అంతటి సునీత, ఎస్కె మీరా, జరపల లావణ్య, ఉప్పర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కలకోటలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించిన చిన్నారులు

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోగల కలకోట గ్రామంలో హోలీ పండుగను చిన్నారులు ఎంతో ఉత్సాహంగా, ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. రంగుల పండుగ సందర్భంగా పిల్లలు ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ స్నేహభావాన్ని వ్యక్తం చేశారు. చిన్నారులు "హ్యాపీ హోలీ" అంటూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. సహజ రంగులతో ఆడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చారు. వేడుకల్లో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హోలీ పండుగ ఐక్యత, స్నేహం మరియు ఆనందానికి ప్రతీక అని తెలిపారు. పండుగలను శాంతియుతంగా, సురక్షి తంగా జరుపుకోవాలని సూచించారు. మొత్తంగా కలకోట గ్రామంలో హోలీ వేడుకలు పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చాయి.



# విజయవంతంగా “వార్త” క్రికెట్ పోటీలు..

- నేడే ఫైనల్ మ్యాచ్
- తలపడిన పోలీస్ వర్సెస్ పవర్ జెన్ జట్లు...
- ముగింపు వేడుకలకు హాజరుకానున్న కలెక్టర్
- పాల్గొనున్న వార్త ఆర్ ఎం జెవిరత్నం

కొత్తగూడెం, మార్చి 3 ప్రభాతవార్త :



వార్త దినపత్రిక 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రకాశం స్టేడియం వేదికగా వార్త రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం సూచనలతో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా వార్త మెగా (విఐపి) క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం నుంచి ప్రారంభమైన పోటీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుగుతున్నాయి. ఇందుకోసం వార్తాపత్రిక తరఫున క్రీడాకారులకు తగిన ఏర్పాట్లు చేశారు. నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే ఉద్యోగులు, పోలీసులు, విలేకరులు స్నేహపూర్వకంగా ఒకే వేదికగా ఆటవిడుపు కల్పించే ఉద్దేశంతో వార్తాపత్రిక ప్రతి ఏడాది క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తోంది. బుధవారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది ఈ ఫైనల్ మ్యాచ్లో పోలీస్ జట్టుకు పవర్ జెన్ జట్టుకు మధ్య గట్టి పోటీ




నెలకొననుంది. ఫైనల్ మ్యాచ్ కావడంతో ప్రకాశం స్టేడియం క్రీడాకారులు, క్రీడాభిమానులతో దద్దరిల్లనుంది. ఎవరికివారు తామేమి తక్కువ కాదన్నట్లు తమ ప్రతిభను కనబరుస్తూ ప్రత్యర్థి జట్టుకు గట్టి పోటీగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతిరోజు ముఖ్య అతిథులు పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించడంతోపాటు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తొలి బ్యాటింగ్ చేస్తూ వారిలో నూతన ఉత్తేజాన్ని నింపారు. వార్తాపత్రిక కేవలం వార్తలకే పరిమితం కాకుండా సమాజ సేవలో తన వంతు పాత్రగా ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తూ అందరి మన్ననలు అందుకుంటుంది.

మొదటి మ్యాచ్ సింగరేణి 11 వర్సెస్ పోలీస్ 11 జట్టుకు పోటీ జరిగింది. పోలీస్ జట్టు బ్యాటింగ్ జరుగగా పోలీస్ జట్టు ఘన విజయం సాధించింది. 15 ఓవర్లకు 123 పరుగులు చేసారు. తర్వాత బ్యాటింగ్ చేసిన సింగరేణి జట్టు 15 ఓవర్లకు 119 పరుగులు చేసి ఓటమి చవి చూసారు. పోలీస్ జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్ ప్రింట్ మీడియా వర్సెస్ కలెక్టరేట్ జట్టు పోటీపడింది. ప్రింట్ మీడియా 15 ఓవర్లకు 68 పరుగులు చేయగా .. తర్వాత బ్యాటింగ్ చేసిన కలెక్టరేట్ జట్టు 69 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో కలెక్టరేట్ జట్టు విజయం సాధించింది. తర్వాత సెమిస్ లో కలెక్టరేట్ వర్సెస్ పోలీస్ జట్టు తలపడింది. 14 ఓవర్లకు పోలీస్ జట్టు 120 పరుగులు చేయగా తర్వాత బ్యాటింగ్ చేసిన కలెక్టరేట్ జట్టు కేవలం 85 పరుగులకే పరిమితమై ఓడిపోయింది. ఈ పోటీలో పోలీస్ జట్టు ఘన విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది. ముందే ఫైనల్ కు చేరుకున్న పవర్ జెన్ జట్టు తో తలపడనుంది.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి...

- కొత్తగూడెం ఎస్బి సిఐ చెన్నూరు శ్రీనివాస్

కొత్తగూడెం, మార్చి 3 ప్రభాతవార్త:



క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మానసిక ఉల్లాసముతో పాటు శారీయ దారుణ్యానికి తోడ్పాటును అందిస్తాయని కొత్తగూడెం ఎస్బిసిఐ చెన్నూరి శ్రీనివాస్ అన్నారు వార్తా దినపత్రిక 30వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మెగా వీఐపీ క్రికెట్ టోర్నమెంట్ లో ఆయన పాల్గొన్నారు మొదటి మ్యాచ్ సింగరేణి వర్సెస్ పోలీస్ జరుగుగా ఈ పోటీలను ఆయన ప్రారంభించారు ప్రతి కిరాక్ క్రీడాకారుడు గెలుపోవటం సమానంగా స్వీకరించాలని సూచించారు. ఎంతో ఓర్పుగా అటు ప్రభుత్వ శాఖలు మీడియాను సమన్వయం చేస్తూ పోటీలు నిర్వహించడం ఆషామాసి కాదని ప్రతి ఒక్కరిని కలుపుకొని విజయవంతంగా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు వార్తాపత్రికి యాజమాన్యం



ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ రావు, డివి, స్టాఫ్ రెపోరేటర్లు కాగితపు వెంకటేశ్వర రావు, వెలుగు రాజేందర్, సాక్షి రాము, రెశ్వంత్ , ఆంధ్రప్రభ లక్ష్ మ్రణ్, ప్రతాప్ , క్రాంతి, సుధాకర్ , శివరాం,తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి “రంగయ్య”

కొత్తగూడెం టౌన్, మార్చి 3 ప్రభాతవార్త:




సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని ఏఐటీయూసీ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య కోరారు. మంగళవారం శేషగిరిభవన్ లో మిరియాల రంగయ్య మాట్లాడారు. సింగరేణి సంస్థకు నూతన సి అండ్ ఎండీగా జ్యోతిబుద్ధ ప్రకాష్ రావడం చాలా సంతోషమే కానీ యాజమాన్యం కార్మిక సమస్యలపై నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సి అండ్ ఎండీ స్థాయి, డైరెక్టర్ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో అంగీకరించిన విధంగా కార్మిక సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రతి రెండు నెలలకు ఒకసారి డైరెక్టర్ లెవెల్, ప్రతి మూడు నెలలకు ఒకసారి సి అండ్ ఎండీ స్థాయి లెవెల్ లో గుర్తింపు సంఘంతో సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉండగా వాటిని కూడా యాజమాన్యం వాయిదాలు వెయ్యడం సరైనది కాదని మండిపడ్డారు. కమిటీల పేరుతో కాలయాపన చేయడం మానుకోవాలన్నారు. మెడికల్ బోర్డు నిర్వహణ లేకపోవడంతో అనారోగ్యంతో ఉన్న కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విధానాన్ని యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సొంత ఇల్లు పథకం, మారుపేర్ల సమస్యలు పరిష్కరించాలని, ఆదాయ పన్నును కోల్ ఇండియా తరహాలో యాజమాన్యమే భరించాలని కోరారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, కొత్తగూడెం ఏరియా సహాయ కార్యదర్శి గట్టయ్య, ఎఐటియుసి నాయకులు చందయ్యా తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో పాల్గొన్న కోనేరు

- క్రీడాకారులకు భోజనం ఏర్పాటు

కొత్తగూడెం, మార్చి 3 ప్రభాతవార్త:

స్థానిక కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్లో వార్త దినపత్రిక 30 వార్షికోత్సవ సందర్భంగా వీఐపీ మెగా క్రికెట్ టోర్నమెంట్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. నాలుగో రోజు జరిగిన రెండో మ్యాచ్ ను ఆయన ప్రారంభించారు. క్రింది మీడియా వర్సెస్ జెట్ల మధ్య పోటీని ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు మాట్లాడారు. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని, క్రీడాల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. ప్రతి ఏడాది క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి



ఎంతో దోహదపడతాయని అన్నారు. ఆటలు, క్రీడల వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, వినోదం, ఆనందం పెంపొందుతాయని అన్నారు. ఆటలు అనేవి దేశాన్ని ఒకటిగా చేసి, అలాగే ప్రజల్లో సోదరభావం పెంపొందిస్తుందని, క్రీడలు అందరినీ ఒకటిగా కలిపి ఉంచడంలో సహాయ పడతాయని అన్నారు. వార్తా



పత్రిక నిజాలను నిర్భయంగా బయట పెట్టడంలో తన పాత్ర ఎంతో పోషిస్తోందని, ఎక్కడ అన్యాయం జరిగి నా ప్రజల పక్షాన ఉండి పోరాడుతోందని, తన వార్తల ద్వారా అధికారులకు కానరాని సమస్య లను సైతం వెలుగులోకి తీసుకొస్తుందని అన్నా రు. కేవలం వార్తలకే పరిమితం కాకుండా అప్పు డప్పుడు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పత్రికా రంగంలో పనిచేస్తున్న వారితో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ ఒకే వేదికపై కలుసుకొని క్రికెట్ పోటీలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. అనంతరం సుమారు వంద మంది క్రీడాకారులకు కోనేరు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. గత రెండేళ్లు గా భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ సంఘాల నాయకులు కల్లోజీ శ్రీనివాస్, ఇమంది ఉదయ్ కుమార్ , విలేకరులు లింగేష్, అశోక్, రామారావు, భాస్కర్, బీకేడిసిపి నుంచి నిరంజన్, మీసేవ రవి పాల్గొన్నారు. ఈ పోటీలకు వ్యాఖ్యతగా శ్రీనివాస్ వ్యవహారించారు.



# జేఎన్టీయూహెచ్ ఫలితాల్లో ప్రియదర్శిని విద్యార్థినుల ప్రతిభ

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 3, ప్రభాతవార్త:**

జేఎన్టీయూహెచ్ విడుదల చేసిన మొదటి సంవత్సర ఫలితాలలోప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థినులను అభినందిస్తూ వారి కృషిని ప్రశంసించింది. విశ్వవిద్యాలయ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ.. ఈ విజయాలు సాధించడానికి అధ్యాపకుల నిరంతర శ్రమ, మార్గదర్శనం విద్యార్థినుల పట్టుదల ప్రధాన కారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ.. ఈ విజయం ఒక్కరోజులో వచ్చినది కాదని, ఇది విద్యార్థినుల నిరంతర శ్రమ, పట్టుదల, క్రమశిక్షణ సమయపాలన ఫలితమని, అధ్యాపక బృందం విద్యార్థినుల పట్ల చూపిన ప్రత్యేక శ్రద్ధ, అదనపు తరగతులు, సందేహ నివృత్తి తరగతులు, మోడల్ పరీక్షలు నిరంతర పర్యవేక్షణ ఈ విజయానికి బలమైన పునాది అయ్యాయని, ప్రతి విద్యార్థినిలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని



ప్రోత్సహించడం మా కళాశాల విధానమని అన్నారు. సిఎస్సి విభాగానికి చెందిన పోలంపల్లి షాలిని శ్రీ 9.05 శాతం, అవుల పూజిత తల్లూరి సుజిత 9.00 శాతం, పొన్నం ప్రియాంక 8.85 శాతం సాధించి విశేష ఫలితాన్ని సాధించారని,ఏఐడీ విభాగానికి చెందిన మొహమ్మద్ రాజిమున్ బేగం 9.15 శాతం, కోడె ఉమ 8.55 శాతం సాధించారని, సిఎస్ఎం విభాగానికి చెందిన ఫహామా తరీన్, యాలక ఉదయశ్రీ 8.85 శాతం, చిక్కుల్ల రామదేవి 8.75 శాతం సాధించారని తెలిపారు.




# వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

**– బీసీ, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ విశారదన్ మహరాజ్**

**ఖమ్మం మార్చి 3, ప్రభాతవార్త :** వెలుగుమట్ల భూదాన్ బాధితులకు న్యాయం జరిగే వరకూ తన పోరాటం ఆగదని బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహా రాజ్ అన్నారు.వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్లు కోల్పోయిన ప్రదేశాన్ని పరిశీలించి అనంతరం అంబేద్కర్ భవనంలో బాధ్యతలను మంగళవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా విశారదన్ మాట్లాడుతూ.. బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని మీరు ధైర్యం గా ఉండాలని, బాధితులందరూ సంఘటితంగా ఉండి అన్ని పార్టీలతో ఉమ్మడి కార్యాచరణ కమిటీని వేసి నిర్వాసితులకు వెలుగుమట్లలోనే ఇల్లు కట్టించే వరకు న్యాయపరమైన ప్రజాస్వామ్య పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. పోరాట కమిటీని అన్ని పార్టీల తో ఏర్పాటుచేసి పేదలకు ఇండ్లు కట్టించి వారినీ ఇండ్లలోకి పంపించేంతవరకు వెనకడుగు వేసేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పొడకంటి రాంబాబు , ఖమ్మం జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వర



రావు , కో కన్వీనర్లు జక్కుల రాజేష్ , కటకం వెంకటలక్ష్మి ్మ , వీర్నారీ మహిళ జిల్లా అధ్యక్షులు పి ఆర్ ఆర్ దేవి , ఆంటోనీ సురేష్ , కొర్లపాటి వీర రాఘవులు , నాగేశ్వరావు , నర్ల శేషయ్య ముదిరాజ్ , రావుల హనుమంతరావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ బాధితులకు అండగా కేటీఆర్

**– బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్సీ తాతా మధు**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:**

ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల బుదాన్ భూముల్లో నివాసం కోల్పోయిన బాధితులకు అండగా భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు ఇచ్చిన హామీ మేరకు బాధితులకు ఆ పార్టీ నాయకులు భోజనాల ఏర్పాటు చూస్తున్నారు.మంగళవారం ఎంఎల్సీ ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పార్టీ నాయకులతో కలిసి బాధితులకు స్వయంగా భోజనాలు వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ సూచనల మేరకు బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తూ, న్యాయం జరిగే వరకూ పార్టీ పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని అన్నారు.పేదల ఇళ్ళు కూల్చివేసి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా రోడ్డున పడేసి తిరిగి మంత్రులు వారిని అపహాస్యం చేస్తున్నారని అన్నారు.బాధితులకు భోజనాలను ఏర్పాటు చేసిన మాజీ మంత్రి పువ్వాడ



అజయ్ కుమార్ కి , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కి ,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు కర్ణాటక కృష్ణ, మహిళా జిల్లా నాయకురాలు కొల్లు పద్మ, నాయకులు ఎర్ర అప్పారావు, బోజడ్ల రామ్మోహన్ రావు, ఉస్మాన్, నారమల్ల వెంకటేశ్వర్లు, ఆర్ఎంపుల వీరభద్రం, షేక్ షకీనా, వీరేందర్, తిరుమల్, సతీష్, ప్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ త్రి శక్తి దేవాలయ మహా జాతర

**– మార్చి 8న శ్రీ రుద్ర సహిత చండిహోమం,**

**అన్నప్రసాద వితరణ**

**ఖమ్మం అర్బన్, మార్చి3(ప్రభాతవార్త):**



ఖమ్మం కార్పొరేషన్ 4వ డివిజన్ కైకొండాయిగూడెం రహదారి ప్రక్కన వెలసి ఉన్న శ్రీ అంకమ్మ శ్రీ మహాలక్ష్మమ్మ శ్రీమద్దిరావమ్మ అమ్మవార్ల మహా జాతర మంగళవారం నుండి మార్చి 8వరకు జరుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. త్రి శక్తి దేవాలయం రెండవ వార్షికోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం చేసే విధంగానే శుద్ధ పౌర్ణమి మొదలు పెట్టి బహుళ పంచమి (మార్చి 8)వరకు ఉత్సవాలు జరుతాయని తెలిపారు.మంగళవారం చంద్రగ్రహణం కారణంగా మార్చి 4న (బుధవారం) అమ్మ వార్లకు పుణ్యాహావచనం, దేవాలయ సంప్రోక్షణ,అర్చన మార్చి 5 సాయంత్రం పుష్పాభిషేకం,మార్చి 6న శ్రీ చక్రాభిషేకం, సామూహిక కుంకుమ పూజలు మార్చి 7న గణపతి పూజ, పుణ్యాహావచనం, అగ్ని ప్రతిష్ట మార్చి 8 చివరి రోజు శ్రీ రుద్ర చండీ హోమం మరియు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నమని ఈ అమ్మ వార్ల మహా జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# కోరిన కోర్కెలు తీర్చే వనదేవత "కాటర్ ముసలమ్మ తల్లి"

**– రాజారావుపేట, కేసుపల్లి అడవుల్లో కొలువుదీరిన భక్తుల ఇష్టదైవం**

**– తరతరాలుగా ఆ ప్రాంత ప్రజల పూజలందుకుంటున్న వైనం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 3:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం రాజారావుపేట గ్రామం నుంచి ఖమ్మం జిల్లా ఏనుకూరు మండలం కేసుపల్లి గ్రామానికి వెళ్లే అటవీ మార్గం. రెండు జిల్లాలకు సరిగ్గా సరిహద్దున రెండు కొండల మధ్య ఎన్నో ఏళ్ల క్రితం ప్రత్యక్షమై అటవీ ప్రాంతం మధ్య కొలువుదీరి ఉన్న వనదేవత "కాటర్ ముసలమ్మ తల్లి" ఆ ప్రాంత ప్రజానీకం ఇష్ట దైవంగా మారింది. ఎన్నో ఏళ్ల నాడు ఆ ప్రాంతం అంతా దట్టమైన అడవితో నిండి ఉండేది. ఎటువంటి వాహన సౌకర్యాలు లేని ఆ రోజుల్లో కాలినడకన జనం ప్రయాణం చేస్తూ ఉండేవారు. ఈ రెండు గ్రామాల మధ్యన కాలినడకన రాకపోకలు సాగించటానికి కూడా దట్టమైన అటవీ ప్రాంతంలో ధైర్యవంతులకే సాధ్యమయ్యేది. దట్టమైన అటవీ ప్రాంతంలో ఆ రోజుల్లో పులులు, ఎలుగుబంట్లు వంటి క్రూర జంతువుల సంచారం కూడా అధికంగా ఉండేది. రెండు గుట్టల మధ్య నుంచి అటవీ ప్రాంతంలో రాకపోకలు సాగించే సమయంలో వనదేవత కాటర్ ముసలమ్మ తల్లికి పూజలు చేస్తుండేవారు. దేవత ఇచ్చిన ధైర్యంతోనే దర్జాగా అటవీ ప్రాంతంలో తిరుగుతూ తమ పనులను పూర్తి చేసుకునేవారు. అటవీ ప్రాంతంలో ఎడ్ల బండ్లపై రాకపోకలు సాగించే సమయంలో సైతం వనదేవత దగ్గర ఆగి పూజలు చేసుకునేవారు. ఇటీవల కాలంలో కొంతమేర రాకపోకలు ఆ ప్రాంతంలో సౌకర్యవంతంగా మారినా గానీ వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలకు అంతరాయంగానే మారుతాయి. ఇంత ఇబ్బందికరంగా ఉన్న అటవీ ప్రాంతంలో ఉన్న వనదేవత కాటర్ ముసలమ్మ తల్లికి రైతులు, రైతు కూలీలు ప్రతి పండుగ సమయాల్లో ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ముఖ్యంగా తొలకరి తరుణంలో వనదేవత వద్ద పూజలు చేసిన తర్వాతనే ఆ ప్రాంత రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తుంటారు. పంట చేతికొచ్చాక ఇష్ట దైవానికి కుటుంబాల సమేతంగా దర్శించుకుని ఘనంగా పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటారు. వేసవికాలం వచ్చిందంటే చాలు రెండు, మూడు నెలల పాటు వనదేవత కాటర్ ముసలమ్మ తల్లి గద్దెల వద్ద భక్త జన సందోహంతో కిటకిటలాడుతోంది. రెండు మండలాలకు చెందిన అన్ని వర్గాల ప్రజలు అటవీ ప్రాంతంలోని వనదేవతను ఆరాధిస్తుండటంతో ఆ ప్రాంత అభివృద్ధికి కూడా కొందరు భక్తులు సహకారం అందిస్తున్నారు. వనదేవతల గద్దెలతో పాటు, భక్తుల కోసం రేకుల షెడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం కూడా కొందరు భక్తులు కల్పించి తమ భక్తిని చాటుకున్నారు. దట్టమైన అటవీ ప్రాంతంతో పాటు చుట్టూ ఎత్తైన గుట్టలు, రెండు కొండల మధ్య వనదేవత కాటర్ ముసలమ్మ తల్లి గద్దెలపై కొలువుదీరి ఉండటంతో ఆ ప్రాంతం సహజంగానే ప్రకృతి పరవశంగా మారుతోంది. వనదేవత కాటర్ ముసలమ్మ తల్లిని దర్శించుకునే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ ఉండటంతో భవిష్యత్తులో ఆ ప్రాంతం మరింత అభివృద్ధితోపాటు, రద్దీగా ఏర్పడి ప్రసిద్ధిగాంచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# విలువలతో కూడిన విద్య ముఖ్యం

– మణుగూరు శ్రీ విజ్ఞాన్ స్కూల్ వార్షికోత్సవంలో ప్రముఖ డాక్టర్ జయశ్రీ, న్యాయవాది కందిమళ్ల నర్సింహారావు

– ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

**మణుగూరు, ప్రభాతవార్త మార్చి 03:**



మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామంలో సోమవారం రాత్రి శ్రీ విజ్ఞాన్ స్కూల్ ఐదేళ్ల విజయయాత్ర ఐదోవ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ జయ శ్రీ న్యాయవాది కందిమల్ల నరసింహారావులు హాజరై మాట్లాడారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు సంప్రదాయ విలువలతో కూడిన విద్య ముఖ్యం అని అన్నారు. విద్యార్థుల ఆసక్తులను గుర్తించి ఆ రంగంలో ప్రోత్సహించాలని అన్నారు. పినపాక ఏజెన్సీ మారుమూల ప్రాంతంలోని మణుగూరులోవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తున్న శ్రీ విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యంకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం శ్రీ విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ సప్పిడి సాంబశివరెడ్డి మాట్లాడుతూ శ్రీవిజ్ఞాన్ స్కూల్ లక్ష్యం విజ్ఞానార్జన మాత్రమే గాని ధనార్జన కాదని అన్నారు. పదో తరగతి ఫలితాల్లో



మండలంలో అగ్రగామిగా నిలుస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య టెక్నో జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్, మణుగూరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మీరా హుస్సేన్, ,ప్రోగ్రాం ఆర్గనైజర్ రోహిత, ప్రిన్సిపాల్ రత్నకుమార్, ఉపాధ్యాయులు దుర్గాదేవి, ధనలక్ష్మి ్ర, షాజిదా, కిషోర్, ప్రసాదరెడ్డి, సత్యం, డాన్స్ మాస్టర్ సోమేశ్, సాయి, శశి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.






# శంకరయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 03:**



మొండికుంట గ్రామంలో ఇటీవల అకాల మృతి చెందిన గ్రామ ప్రజలందరి సుపరిచితులు సామకూరి శంకరయ్య కుటుంబానికి శంకరయ్య దశదినకర్మల ఖర్చుల నిమిత్తం 25,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ నాయకులు మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మొండి కుంట గ్రామపంచాయతీ పరిసర ప్రాంత రైతులకు వ్యాపారస్తులకు ప్రజలకు ఎన్నో రకాలుగా విశిష్ట సేవలు అందించారని. వారు లేని లోటు కార్మికులకు రైతులకు తీర్చలేమని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఏ కష్టం వచ్చినా తోడుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మొండికుంట గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి, సీనియర్ నాయకులు కాసరబాద శ్రీనివాస్, వెంగలి భిక్షం రెడ్డి, పగడాల వెంకటరెడ్డి, మర్రి అశోక్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మొండికుంట గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పాటి మన్మధ రెడ్డి, రామగిరి భాస్కర్, ఎడ్ల ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాజేష్

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి03:** అశ్వాపురం మండలం ఆమెర్ధ కాలనీ గ్రామానికి చెందిన మేకల సామేలు అనారోగ్యంతో ఇటీవల మరణించగా, మంగళవారం బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, కళ్యాణపురం ఉపసర్పంచ్ చల్లా రాజేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. దశదినకర్మల కొరకు 25 కేజీల బియ్యం, 2 వేల నగదు సహాయంగా వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు మేకల భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు మోదుగు వంశీ, సందీప్, రంజిత్ పాల్గొన్నారు.



# పట్టా భూముల పేరుతో అక్రమాలు

**– అక్రమంగా గోదావరిలో ఇసుక త్వకాలు జరిపే వారిపై చర్యలు తీసుకోవాలి**

**– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 03:**

మణుగూరు, పినపాక మండలాల్లో పట్టా భూముల పేరుతో అక్రమంగా గోదావరిలో ఇసుక తవ్వ తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు స్నేహ గార్డెన్స్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టా భూ ములు ఎక్కడో ఉంటే అక్కడ కాకుండా మరో దగ్గర అక్రమంగా గోదావరిలో పెద్ద ఎత్తున యంత్రాలతో ఇసుక తవ్వ తున్నారని ఇందుకు రెవిన్యూ, సర్వే అధికారులు సహకరిస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా ఇసుక కాంట్రాక్టర్లుతో రెవిన్యూ, సర్వే అధికారులు కుమ్మక్కై తప్పుడు ఎన్వో సీ పత్రాలు



ఇస్తున్నారని అన్నారు. మణుగూరు, పినపాక మండలాల్లోని లంక భూముల్లో ఇష్టం వచ్చినట్లు ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని ఇందుకు సహకరిస్తున్న రెవిన్యూ, టీజీ ఎండీసీ, రైజింగ్ కాంట్రాక్టర్ ల తో క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. ఇప్పటికే ఈ విషయంపై జిల్లా కలెక్టర్, మైనింగ్ ఏడీ, టీజీ ఎండీసీ సీఅండ్ ఎండీ, జిల్లా టీజీఎండీసీ పీవోకు పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోగే చందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు మీసాల దుర్గారావు, బీజేపీ మండలం అధ్యక్షులు పట్టా భిక్ష పతి, పట్టణ అధ్యక్షులు ఈసాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రామకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా వన్యప్రాణుల దినోత్సవం

**పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 03:**



మండల పరిధిలోని ఇ బయ్యారం అటవీశాఖ కార్యాలయం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని ఆధ్వర్యంలో మంగళవారం వన్యప్రాణుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వన్య ప్రాణుల సంరక్షణపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం నుంచి అటవీ శాఖ కార్యాలయం వరకు 2కె రన్ నిర్వహించగా, విజేతలకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. 2కే రన్ కార్యక్రమంలో 100 మందికి పైగా విద్యార్థులు యువత పాల్గొన్నారు. అనంతరం రేంజ్ ఆఫీసర్ తేజస్విని మాట్లాడుతూ "అడవులను రక్షి ంచుకుందాం – వన్యప్రాణులను కాపాడుకుందాం"అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. పాల్గొన్న విద్యార్థులు, సిబ్బంది ప్లకార్డులు ప్రదర్శిస్తూ "అడవుల పరిరక్షణతోనే జీవనోపాధి – భూమిపై ప్రజల సుస్థిర జీవనానికి పునాది" అంటూ నినాదాలు చేశారు. కార్యాలయ ఆవరణలోని చెట్లకు పక్షులు నివసించేలా గూళ్లు ఏర్పాటు చేశారు. పర్యావరణ సమతుల్యతకు వన్యప్రాణులు కీలకమని, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాల కోసం వన్యప్రాణులు, ప్రకృతి వనరులను కాపాడుకోవడం మన అందరి కర్తవ్యమని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓలు అరుణ, వెంకటేశ్వరరావు, ఇతర అటవీశాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాలతో హోలీ

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 03:**

మణుగూరు మండలం ప్రజలు మంగళవారం ఆనందో త్స వాలతో హోలీ



పండుగ ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ వేడుకల్లో మునిగిపోయారు. యువత రంగులు చల్లుకుని ఆనందంతో



కేరింతలు కొట్టారు. అందరూ రంగులు పూసుకుని ఆనందం పంచుకున్నారు. ఆయా పార్టీ ల, యూనియన్ల కార్యాలయాల్లో హోలీ సంబరాలు జరుపుకున్నారు. యువకులు, పిల్లలు ఆటా పాటలతో మాస్త్ గా ఎంజాయ్ చేశారు. మణుగూరు ఏరియా సింగరేణి అధికారులు హోలీ పండుగ జరుపుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పార్టీ నాయకులు, యువత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌కే అత్యవసర చికిత్స అవసరమా.

**వర్ధన్నపేట/మార్చి 03 ప్రభాత వార్త**

ఆపదలో ఉన్నవారికి ఆశాదీపంలా నిలవాల్సిన 108 ఎమర్జెన్సీ సర్వీస్ నేడు స్వయంగా ప్రమాదంలో పడింది. వరంగల్ జిల్లా రాయపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తున్న అంబులెన్స్ దుస్థితిని చూస్తుంటే.. ఇది రోగులను కాపాడుతుందా లేక వారితో కలిసి మధ్యలోనే ఆగిపోతుందా అన్న భయం కలుగుతోంది. సాక్షాత్తు ఒక నియోజకవర్గ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ వాహనం సాంకేతిక లోపాలకు చిరునామాగా మారింది.

**వెలుగు లేని ప్రయాణం  గాలి ఆడని గమ్యం**

రాత్రి వేళల్లో అత్యవసరంగా రోగిని తరలించాలంటే ఈ అంబులెన్స్‌లో కనీసం లైట్లు కూడా వెలగడం లేదు. చిమ్మచీకటిలో డ్రైవర్లు ప్రాణాలకు తెగించి వాహనాన్ని నడపాల్సి వస్తోంది. ఇక ప్రాణవాయువు అందించాల్సిన ఆక్సిజన్ సిలిండర్లు కేవలం అలంకారప్రాయంగానే ఉన్నాయి. సాంకేతిక లోపం వల్ల ఆక్సిజన్ అందకపోవడంతో, ఊపిరి అందక కొట్టుమిట్టాడుతున్న రోగుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది.

**గ్లూకోజ్ పైపులే డోర్ లాకులు.**

ఈ వాహనం దుస్థితికి పరాకాష్ట ఏమిటంటే.. అంబులెన్స్ వెనుక తలుపులకు కనీసం లాక్ కూడా లేదు. రోగిని లోపల ఉంచిన తర్వాత తలుపులు తెరుచుకోకుండా ఉండటానికి సిబ్బంది గ్లూకోజ్ బాటిల్స్ కు వాడే పైపులను వాడుతున్నారు. ఆ పైపులతో డోర్లను కట్టి ప్రయాణం కొనసాగించడం చూస్తుంటే ప్రభుత్వ పర్యవేక్షణ ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థమవుతోంది.

**ఎక్కువ మంది ఎక్కితే టైర్ పేలుతుంది డ్రైవర్ల ఆవేదన**

రోగి వెంట ఇద్దరు బంధువులు ఎక్కుతామంటే అంబులెన్స్ డ్రైవర్లు బతిమిలాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. టైర్లు అరిగిపోయి ఉన్నాయి, ఒక్కరు కంటే ఎక్కువ ఎక్కితే ఎప్పుడు పంచర్ అవుతుందో.. ఎప్పుడు టైర్ పేలుతుందో తెలియదు అని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో వేగంగా వెళ్లాల్సిన వాహనం, ఎక్కడ ఆగిపోతుందో అన్న భయంతో నత్తనడకన సాగుతోంది.




## కరపత్రాలు విడుదల ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కేదాసి మోహన్.

**గీసుగొండ ప్రభాతవార్త.**

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాశిబుగ్గ జంక్షన్ లోశీది ల సంక్షేమ పథకాల సాధనకై జిల్లా కేంద్రంలో ..ఎమ్మార్పీఎస్ జిల్లా వరంగల్ అధ్యక్షులు నమిండ్ల క్లైమెంట్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కరపత్రలు విడుదల చేశారు .కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా మార్చి 30న నిరాహార దీక్ష మార్చి 9న అన్ని జిల్లా కలెక్టర్లకు సంక్షేమ పథకాల అమలుకై మెమోరాండాలు ఇవ్వాలి అని పిలుపునిచ్చారు. మార్చి 30న ఇందిరా పార్క్ లో జరిగే నిరాహారదీక్షకి ఇందిరాపార్క్ కి తరలిరండి పిలుపునిచ్చారు.30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం వేలాది మంది త్యాగాలు అలుపెరుగని పోరాటం అలుపెరుగని ఆశయాల ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ నవతీరం చేసుకున్నది ఎస్సీ వర్గీకరణ విషయంలో విజయం సాధించినప్పటికీ యావత్ మాదిగ సమాజం నిరంతరం ఎదుర్కొంటున్న ఆర్థిక సామాజిక సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది.డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ అభయా హస్తం ఎక్క? 12 లక్షల ఆర్థిక సహాయం ఏమయింది? నిధులు లేని ఎస్సీ కార్పొరేషన్ కు చైర్మన్ నియమించారు కానీ ,నిధుల ఊసే లేదు. వీటన్నింటినీ సాధించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆరేపల్లి బాబు మాదిగ,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సురేష్, నర్సంపేట ఇంచార్జ్ ఆకుల పెళ్లి ఉప్పలయ్య, జిల్లా నాయకులు డాక్టర్ చిలపాక బాబు ,బొడిగ తరుణ్ పాల్గొన్నారు.



## రంగుల హోళీతో గీసుకొండ ఉత్సాహం

**గీసుకొండ. ప్రభాతవార్త.**

గీసుకొండలో హోలీ సంబరాలు రంగుల హరివిల్లు కట్టాయి. గీసుకొండ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువకులు, చిన్నారులు కేరింతల మధ్య హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామం మొత్తం రంగుల తుఫాన్‌లో మునిగిపోయింది. ఉదయం నుంచే సభ్యులు ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ, హాస్యాలతో, హర్షధ్వానాలతో పండుగను ఆస్వాదించారు. చిన్నారులు ఆనందోత్సాహాలతో సందడి చేయగా, యువత ఉత్సాహభరిత నృత్యాలతో వేడుకలకు మరింత జోష్ తీసుకొచ్చింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ,"హోలీ అనేది చెడుపై మంచి గెలిచిన సంకేతం. ప్రజల జీవితాల్లోని కష్టాలు తొలగి, సుఖశాంతులు నెలకొనాలి. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరాలి" అని ఆకాంక్షి ంచారు. సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ వేడుకలో పెద్దలు, యువకులు, పిల్లలు ఒకే వేదికపై కలిసిమెలిసి సంబరాలు జరుపుకోవడం విశేషం. గ్రామంలో సోదరభావం, ఆప్యాయతలు, ఐక్యత వెల్లివిరిశాయి. కార్యక్రమంలో సీనియర్ సభ్యులు పొగాకు కుమారస్వామి, కర్ణకంటి సత్యనారాయణ, కార్యదర్శి వీరగోని శ్యామ్, కోశాధికారి పసుల శివనారాయణ, కోల ప్రదీప్, పోలీస్ బాబురావు, మూల్క సత్యనారాయణ, పసుల సంపత్, వీరగోని దేవేందర్, దౌడు అనిల్, ప్రభాకర్, గిరి, పాల్గొన్నారు. రంగుల హోలీతో గీసుకొండలో ఆనందం





## వాగ్దానాల కల్వర్టులో ప్రమాదం: మంత్రి పొన్నం ప్రభాకర్ హామీలు ఏమాయే?

**భీమదేవరపల్లి: మార్చి 3 (ప్రభాతవార్త)**

ఏడాది క్రితం ముంతా తుఫాన్ సృష్టించిన బీభత్సానికి భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామ ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు కొట్టుకుపోయింది. అప్పట్లో ఈ ప్రాంతాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, త్వరలోనే మరమ్మతులు చేయిస్తామని ఆర్భాటంగా హామీ ఇచ్చారు. కేంద్ర బృందం కూడా గ్రామానికి వచ్చి నష్టాన్ని అంచనా వేసి వెళ్ళిందే తప్ప, క్షేత్రస్థాయిలో అభివృద్ధి మాత్రం ఇసుమంతైనా జరగలేదు. అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ కీలక మంత్రులు ఉన్నప్పటికీ, కనీసం ఈ కల్వర్టును బాగు చేయలేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఏడాది గడుస్తున్నా మరమ్మతుల ఊసే లేకపోవడంతో ఈ కల్వర్టు ప్రస్తుతం నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది.తాజాగా, ఇదే మండలం జిల్లెలగడ్డ గ్రామానికి చెందిన లావుడియా దేవేందర్ సాయంత్రం వేళ తన ద్విచక్ర వాహనంపై వెళ్తూ, ప్రమాదకరంగా ఉన్న ఈ కల్వర్టును గమనించలేక అందులో పడిపోయారు. అదుపు తప్పి పడిపోవడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 సాయంతో దేవేందర్ ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

# ఇల్లెందు వార్త

## వరంగల్ నగరంలో ఆలయాలు మూసివేత

**వరంగల్ సిటి మార్చి3 ప్రభాతవార్త**

చంద్రగ్రహణం సందర్భంగా వరంగల్ నగరం లోని పలు ఆలయాలను మూసివేశారు. వరంగల్ లో ప్రసిద్ధి చెందిన భద్రకాళి అమ్మవారి ఆలయం లో ఉదయం 8:10 గంటల వరకు పూజలు నిర్వహించి ఆలయ ద్వారాన్ని అర్చకులు మూసివేశారు.మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా భద్రకాళీ ఆలయం తో పాటు వరంగల్ నగరంలోని ప్రముఖ దేవాలయాలను బుధవారం ఉదయం మూసివేశారు. తెల్లవారుజామునే స్వామివార్లకు



ప్రత్యేక అభిషేపూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు ఆలయ ద్వారబంధనం చేశారు. బాలనగర్ వేంకటేశ్వర స్వామి ఆలయం,కాశీబుగ్గ కాశీ విశ్వేశ్వరాలయం,సహా ఖిలా వరంగల్లోని స్వయంభూ శంభు లింగేశ్వర స్వామిదేవాలయాల్లో భక్తుల దర్శనాలను నిలిపివేశారు. గ్రహనం అనంతరం రాత్రి 7గంటలకు ఆలయాలు శుద్ధి చేసి తిరిగి బుదవారం రోజున సంప్రోక్షణ పూజలు నిర్వహించి, ఆ తదుపరి భక్తులకు దైవ దర్శనాల కోసం ఆలయ ప్రవేశాలు కల్పిస్తారు.

## బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో హోలీ సంబరాలు

**వరంగల్ సిటి మార్చి3 ప్రభాతవార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి హోలీ సంబరాల్లో వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ వాణి దంపతులు మునిగి తేలారు. ఆనందోత్సాహాల మధ్య రంగుల పండుగను జరుపుకున్నారు. హోలీ



పండుగ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలసి రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ అనేది ఐక్యత, స్నేహభావం,సామరస్యానికి ప్రతి రూపం అని అన్నారు.అనంతరం పార్టీ శ్రేణుల తో కుటుంబ సమేతంగా పండుగా వాతావరణం ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు రంగుల హరివిల్లు లాగా వారి జీవితాలు విరబూయాలని, సంతోషం గా ఉండాలని హోలీ పండుగ సాక్షి గా కోరుకున్నారు.



# ఉల్లాసంగా ఉత్సాహంగా ఘనంగా హోలీ వేడుకలు

### హోలీ రంగుల కేళి అంటూ పెద్ద చిన్న యువత చిందులు

### హోలీ వేడుకల్లో వైస్ చైర్మన్ కట్ల సంతోష్

*వైరా రూరల్ మార్చి 3 ప్రభాతవార్త*

వైరా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో పట్టణంలో సాంప్రదాయ బద్ధంగా హోలీ పండుగ ఘనంగా నిర్వహించారు వసంతోత్సవంగా జరుపుకునే రంగుల పండుగను సంతోషంగా ఆనందంగా చిన్న పెద్ద తేడా లేకుండా హోలీలో యువత హోలీ ఉత్సవాల్లో ఉత్సాహంగా ఉల్లాసంగా కూలీలు జరుపుకున్నారు ముఖ్యంగా మండల లోని యువత జోష్ తో హోలీ సంబరాల్లో మునిగి తేలారు వయసుతో సంబంధం లేకుండా రంగుల పండుగ నిర్వహించారు వైరా పట్టణంలో యువకులు చిన్నారులు తీన్మార్ డాన్సులతో ధూమ్ దాముగా అందరూ కలిసి కేకలు, కేరింతలు రంగులు జల్లుకుంటూ అందరూ ఒకచోట చేరి హోలీ రంగులు పూసుకుంటూ డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ తమ స్నేహితులతో హోలీ హోలీ రంగుల కేళీ అంటూ హోలీ పాటలు పాడుకుంటూ ఆనందంగా సంబరంగా రంగుల వేడుకలు జరుపుకున్నారు మండలంలోని విప్పలమడక గొల్లపూడి తాటిపూడి రెబ్బవరం సిరిపురం వైరా మున్సిపాలిటీ పరిధిలో ఐదో వార్డు లో ఇందిరమ్మ కాలనీ చెందిన యువకులు రంగుల పండుగను వార్డులు ఘనంగా జరిపారు 13వ వార్డులో స్థానిక యువత మహిళలు యువకులు పెద్ద చిన్న తరతమ భేదం లేకుండా రంగులు చల్లుకొని బకెట్లకొద్దీ రంగు నీళ్లతో చల్లుకొని సంబరాలు చేసుకున్నారు సోమవారం కామ దహనం మంగళవారం హోలీ పండుగ జరుపుకున్నారు వైరాలోని 20 వార్డుల్లో కౌన్సిలర్లు నూతన ఉత్సాహంలో హోలీ సంబరాలు మిన్నంటాయి హోలీని కామన పున్నమి అని పిలుస్తారు. సాధారణంగా హోలీ శీతాకాలంలో చివరలో ఫిబ్రవరి లేదా మార్చి నెలలో పాల్గొన్న మాసం పౌర్ణమి రోజున వస్తుంది. కొన్ని రోజుల తర్వాత పాల్గొన్న బహుళ పంచమి పండుగ ముగిస్తారు వసంత రుతువు ప్రారంభం కావడంతో చెట్లు ఆకులు ర్యాలీ చిగురిస్తాయి ఈ కాలంలో చెట్లు వివిధ రకాల పూలు పూసి మొదలగు చెట్లు పూలు ఎర్రగా అందంగా కనిపిస్తాయి సహజ సిద్ధమైన రంగులు తయారు చేసుకుని ఒకరిపై ఒకరు చల్లుకొని హోలీని జరుపుకుంటారు మన జీవితం రంగులు మయం కావాలని ఎన్ని కష్టాలు నష్టాలు బాధలు కన్నీళ్లు ఒడిదుడుకులు ఎన్ని వచ్చిన ఎదుర్కొంటూ జీవితంలో నిలబడితే మన జీవితమంతా రంగులు మాయం అవుతుందని పెద్దలు చెబుతుంటారు భారతదేశ సంస్కృతిలో భాగం హోలీ అని హిందూ ధర్మంలో పండుగకు పరమార్థం ఉంటుందని అంటారు బాలకృష్ణుని పాల్గొనమాసంలో పూర్ణిమ తిథులలో వేసినట్లు పురాణాలు చెబుతున్నాయి హోలీ రోజున శ్రీకృష్ణుడు ప్రతిమను ఉయ్యాలో పెట్టి రంగుల పూలిమినట్లుగా కూడా చెబుతుంటారు. హోలీ పర్వదిన సందర్భంగా హిందూ సాంప్రదాయంగా దేవాలయాలు పూజలు నిర్వహించారు హోలీ సంబరాల్లో వైస్ చైర్మన్ కట్ల సంతోష్ 13వ వార్డులో హోలీ పండుగ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ హోలీ వేడుకలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటిపై వెలుగు చెడుపై మంచి దుఃఖంపై ఆనందం సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుందని అన్నారు ఈ సందర్భంగా మున్సిపాలిటీ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.



## పర్యావరణ సమతుల్యంలో వన్యప్రాణుల కీలక పాత్ర

## ఫారెస్ట్ రేంజర్

*కారేపల్లి మార్చి3ప్రభాతవార్త*

పర్యావరణ సమతుల్యతను కాపాడడంతోపాటు మానవ జీవనానికి మద్దతు ఇవ్వడంలో వన్యప్రాణులు కీలకపాత్ర వహిస్తాయని ఫారెస్ట్ రేంజర్ ఏపీ ప్ర డైటీస్ అన్నారు. మంగళవారం కారేపల్లి రేంజ్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు పలు గ్రామాల్లో ప్రదర్శన నిర్వహించి వన్యప్రాముల రక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ మాట్లాడుతూ ఔషధసుగంధ మొక్కలు మన: ఆరోగ్యం, పరిరక్షి స్తున్నాయాన్ని వాటిని వారసత్వంగా వారసత్వంగా పరిరక్షి స్తే మనకు జీవనోపాధిని కల్పిస్తాయని అందువలన అందరూ సంరక్షి ంచాలన్నారు. అడవుల పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. భావి తరాల మనుగడ కోసం జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని వారు పిలుపుని చ్చారు. జీవవైవిధ్యాన్ని రక్షి ంచు కోవాల్సిన బాధ్యత మనందరిది. అన్నారు. మానవ కార్యకలాపాల వల్ల సమస్త జీవరాశి మనుగడకూ ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నది. కాలుష్యం, వేట, అడవుల నరికివేత.. అన్నీ కలిసి ప్రకృతి సమతుల్యతను దెబ్బతీ స్తున్నాయి అని తెలిపారు. ఇప్పటికే.. ఎన్నో జాతులు అంతరించిపోయ మరికొన్నిఅంతరించిపోయే దశలో ఉన్నాయన్నారు. ఈ క్రమంలో ప్రకృతికి రక్షణగా నిలవాల్సిన అవసరం ఉండడంతో ఐక్యరాజ్య సమితి..మార్చి 3న ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవంగా జరుపుతు ప్రకృతి పట్ల మన బాధ్యతను గుర్తు చేస్తుందన్నారు. ప్రకృతిని, సమస్త జీవజాలాన్ని కాపాడాలంటే.. జీవశాస్త్రవేత్తలే కావాల్సిన అవసరంలేదు. సామాన్యుడిగా మీరు కూడా జీవవైవిధ్య పరిరక్షణకు పాటుపడుతూ భవిష్యత్ తరాలకు మరింత ఆరోగ్యకరమైన, స్థిరమైన భూగ్రహాన్ని అందించడంలో సహాయపడాలని పిలుపునిచ్చారు. మెరుగైన భవిష్యత్తు కోసం ప్రకృతిని వన్యప్రాణులను రక్షి ంచుకుందాం అనే ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్వో అయోష బీట్ ఆఫీసర్లు ఉష పద్మ అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వెంకటసాయి నగర్ లో ఘనంగా హోలీ వేడుకలు..

*కారేపల్లి: మార్చి 3 ప్రభాతవార్త*

కారేపల్లి వెంకట సాయి నగర్ లో హోలీ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామున.. కామ దహనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం.. చిన్నారులు , యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని.. రంగులు పులుముకుంటూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించడంతో...వెంకట సాయి నగర్ లో అందరూ ప్రభుత్వ ఉద్యోగులు ఉండటం, వారికి సెలవు దినం కావడంతో.. మంగళవారమే హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకల్లోవెంకట సాయినగర్ అధ్యక్ష కార్యదర్శులు జి రాంబాబు, ఈసం భాస్కర్, చాందావత్ లక్ష్మణ్, చందాబాత్ నాగేష్, పొదెం రాజు, శంకర్, లక్ష్మణ్, రామారావు, ఈశ్వర్, నాగేశ్వరరావు, దుర్గయ్య, రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.






## 9, 13 వార్డుల నందు వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కు ఘన సన్మానం

*వైరా టౌన్ మార్చి 3 (ప్రభాతవార్త*

వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా నిమతులైన కట్ల సంతోష్ ను మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు మరియు 13వ వార్డుకు చెందిన ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి,కేకులు కట్ చేసి,



శాలువాలతో సన్మానించారు. యువకుడిగా స్థానిక శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, కట్ల సంతోష్ కు వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చేసే అవకాశం కల్పించి మంచి నిర్ణయం తీసుకున్నారని. వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ఎప్పుడు కట్ల సంతోష్ అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చటంలో ముందుండాలని వారి ఆకాంక్షి ంచారు. సన్మానించిన వారిలో చెరుకూరి పుష్పావతి, పైడిపల్లి జ్యోతి, చెరుకూరి రాధిక, బొల్లెపల్లి సుధారాణి, జేష్ఠ జ్యోతి, ఈదర నీలిమ, దండాల నాగమణి, కొరివి పద్మ, కర్నాటి వాని, పుంజునూరు రజిత, ఈదర కళావతి, 13వ వార్డుకు చెందిన మహిళలు మాదినేని నాగరాణి, పోశం కళ్యాణి, తోట. పుష్ప, బీరెల్లి మంగమ్మ, ఎస్కే.షాహిన్, పఠాన్ ఫరీదా, బుడిగి. రాధమ్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో ఘనంగా హోళీ సంబరాలు

*తల్లాడ,మార్చి 03, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో హోళీ సంబరాలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. డాన్ బాస్కో పాఠశాలలలో కరస్పాండెంట్ ప్రదీప్‌రెడ్డి వంద మంది విద్యార్థుల మధ్య సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగుల జల్లులతో హోళీ వేడుకల్లో నృత్యాలు చేసుకుంటూ రంగులు చల్లుకుంటూ గడిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ఫాదర్ సుందర్, రిజెంట్ బ్రదర్ వినోద్ పాల్గొన్నారు.

మల్లారంలో..

ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భుక్యా అంజయ్య ఇంటి వద్ద హోళీ వేడుకల సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, గుర్రం శ్రీను, కటికి కిరణ్‌కుమార్, గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లిఖార్జున్, తాళ్ళ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ అంజయ్య, ఏ. నరసింహారావులు సంబరాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

మల్సూరుతండాలో...

ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ నాయక్ ఆధ్వర్యంలో హోళి సంబరాలు అంబరాన్నంటాయి. డిజే సౌండ్స్‌తో గిరిజన పాటలు పాడుకుంటూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.





## యాదాద్రి ఆలయ ఈఓ భవానీ శంకర్‌ను సన్మానించిన విశ్రాంత ఉద్యోగులు..



సత్తుపల్లి మార్చి 3 (ప్రభాతవార్త) : యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సత్తుపల్లి విశ్రాంత ఉద్యోగులు మంగళవారం దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ దేవాలయ ఈఓ గా పనిచేస్తున్న సత్తుపల్లి ప్రాంతానికి చెందిన భవాని శంకర్ ను ఆలయ సందర్శన అనంతరం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధి, భక్తుల కొరకు ఏర్పాటు చేస్తున్న సదుపాయాలను గురించి తెలుసుకుని ఆయనకు అభినందనలు తెలిపారు. సత్తుపల్లి ప్రాంతం నుండి ఐఏఎస్ అధికారిగా పదోన్నతి పొందిన తొలి వ్యక్తిగా భవానీ శంకర్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు. ఇటీవల ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ చేసిన ఆదిశ్యామకృష్ణ, మధుసూదన రాజు దంపతులను ఆలయ ప్రాంగణంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కేశవరెడ్డి,మోహన్ రెడ్డి, సోమిరెడ్డి.డి.కృష్ణయ్య,కృష్ణారెడ్డి,వెంకట్రామిరెడ్డి, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు.




## బీరపల్లిలో శ్రీ సత్తెమ్మ తల్లి జాతర...

### - పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన డాక్టర్ మట్టా...



సత్తుపల్లి మార్చి 3 (ప్రభాతవార్త): వేంసూరు మండలం బీరపల్లి గ్రామం లో శ్రీ సత్తెమ్మ తల్లి తిరునాళ్ల జాతర ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. ఈ జాతర ఉత్సవాలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మంగళవారం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని డాక్టర్ మట్టాదయానంద్ ప్రారంభించి స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, బీరాపల్లి సర్పంచ్ జయరాజు, జయలక్ష్మి పురం సర్పంచ్ గడిపర్తి. శ్రీను,శంబునిగూడెం సర్పంచ్ నరసింహ రావు, ఉపసర్పంచ్ నాగేంద్ర, సీనియర్ నాయకులు అట్లూరి సత్యనారాయణ రెడ్డి,భీరాపల్లి , శంభుని గూడెం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు..

## హోలీ సంబరాల్లో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్

### - హనుమా తండాలో ఘనంగా హోలీ వేడుకలు

కల్లూరు, మార్చి 03, (ప్రభాతవార్త :



కులమతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక పండుగ హోలీ పండుగ అని కల్లూరు మున్సి పాలిటీ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కల్లూరు మున్సి పాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన హోలీ సంబరాల్లో పాల్గొని అందరికి శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పర్వదినము చెడు పై మంచి గెలుపునకు సూచికగా కామ దహనంతో ప్రారంభమయ్యే హోలీ పండుగ మనందరి జీవితాల్లో కొత్త రంగులు అద్దుతుంది అన్నారు. . హోలీ పండుగ సందర్భంగా బంధుమిత్రులతో, సాటివారితో ఆనందం పంచుకుని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అన్నారు. హోలీ పండుగ సందర్భంగా అందరికి మరొక్కమారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా యువజన కమిటీ, సభ్యులు డి.రవికుమార్, కాంగ్రెస్ పార్టీ టౌన్ కమిటీ అధ్యక్షులు ఎస్కె ఉస్మాన్, మాజీ ఎంపీటీసీ దామాల రాజు, శీలం కృష్ణారెడ్డి, నోట్ కృష్ణారెడ్డి, ఉబ్బన శ్రీనివాసరావు, రిపోర్టర్ల డేవిడ్ రాజ్, రాథోడ్ శ్రీనివాస్, ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, గ్రామ మహిళలు, రంగులు పూసుకొని సంబరాలు నిర్వహించారు.

## గోపయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



కల్లూరు, మార్చి 03, (ప్రభాతవార్త): కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి గోపయ్య (96) అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి కుటుంబాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గోపయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ దేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో అటవీశాఖ ఉద్యోగులు ర్యాలీ....



సత్తుపల్లి మార్చి3 (ప్రభాతవార్త : ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి రేంజ్ పరిధిలో మంగళవారం అటవీ రేంజ్ అధికారి స్నేహలత ఆధ్వర్యంలో ఆ శాఖ ఉద్యోగులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పర్యావరణాన్ని పరిరక్షించండి, వన్యప్రాణులని రక్షించుకుందాం అనే నినాదాలతో అటవీ శాఖ ఉద్యోగులు సత్తుపల్లిలో ర్యాలీ నిర్వహించారు. భావితరాల మనుగడ కోసం జీవవైవిధ్యాన్ని, వన్యప్రాణులను, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆ శాఖ ఉద్యోగులు అన్నీ వర్గాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు నరసింహం, అరుణ్ , నాగరాజు, లతోపాటు బీట్ ఆఫీసర్లు శ్రీనివాస్, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం..

### - ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్...

సత్తుపల్లి మార్చి 3 (ప్రభాతవార్త: ఖమ్మం రీజియన్ పరిధిలోని ఆర్టీసీలో ప్రయాణించే ప్రయాణికులు అందరి కి మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ. సరిరామ్ అన్నారు. మంగళవారం సత్తుపల్లి డిపోను సందర్శించి డిపో అభివృద్ధికై ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత తో పాటు వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం తమ ముందున్న కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు. ముందుగా సత్తుపల్లి బస్టాండ్ పరిశీలించి , డిపో అత్యధిక ఆదాయం సాధించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఉద్యోగులకు ఆర్ఎం వివరించారు. పలువురు కండక్టర్ల తో ఆయన మాట్లాడుతూ వారు విధులు నిర్వహించే రూట్లలో వస్తున్న ఆదాయంపై ఆయన చర్చించారు. అదేవిధంగా గ్యారేజీలని బస్సు లను పరిశీలించి, నేషనల్ సేఫ్టీ వీక్ సందర్భంగా గ్యారేజీ లోని ఉద్యోగులతో సమావేశమై ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. డిపో అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సందర్భంగా ఉద్యోగులను కోరారు. అనంతరం హెయిర్ బస్ ఓనర్ ల తో సమావేశం ఏర్పాటు చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించుటలో తమ వంతు కృషి చేయాలని ఆర్ఎం సరిరామ్ సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రీజియన్ పరిధిలో అదనపు బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ సిలువేరు సాహితి, ఖమ్మం రీజనల్ ఆఫీస్ సిఐ శ్రీనివాస్, ఎం ఎఫ్ చక్రవర్తి, డిపో ఏడీసీలు ఉద్యోగులు పాల్గొన్నారు.




## సింగరేణిలో ధూమ్ ధామ్‌గా రంగుల హోలీ...

### - సంబరాల్లో మునిగి తేలిన జీఎంతో ఉద్యోగులు..



సత్తుపల్లి మార్చి3 (ప్రభాతవార్త : సత్తుపల్లిసింగరేణి ఏరియాలో లోని జేవిఆర్ ఓసి, జేవిఆర్ సిహెచ్ పి, కిష్టారం ఓసీలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబీకులతో కలిసి మంగళవారం రంగుల హోలీని సంబరాలతో జరుపుకున్నారు. సింగరేణి ఉద్యోగుల క్వార్టర్స్ లో సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్టు అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్, కిష్టారం ప్రాజెక్టు అధికారి సునీల్ వర్మ, సిహెచ్ పి డిజిఎం, సోమశేఖర్, పలువురు ఉద్యోగులు, వారి కుటుంబీకులు హాజరై ఆటపాటలతో ఆనందాలతో రంగులు చల్లుకొని పండగ వాతావరణం లో జరుపుకున్నారు. కులమతాలకతీతంగా, చిన్న పెద్ద తార తమ్యా భేదాలు లేకుండా స్నేహ భావ, సమానత్వంతో ఈ రంగుల హోలీని జరుపుకోవటం సాంప్రదాయకంగా వస్తుందని జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అన్నారు. ఏడాదిలో ఒకసారి జరుపుకునే ఈ రంగుల హోలీ అన్ని వర్గాల చెందిన వారు ఒకచోట కలుసుకొని రంగులు చల్లుకోవటం సాంప్రదాయంగా సంతోషంగా ఉంటుందని జిఎం చింతల శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగులు వారి కుటుంబీకులు కలిసి సామూహిక భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో జె.వి.ఆర్. ఓసి మేనేజర్ రాజేశ్వరరావు, కృష్టారం ఓసి మేనేజర్ బుడగం రామకృష్ణ, వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, తదితర ఉద్యోగులు వారి కుటుంబీకులు పాల్గొని సంతోషంగా ఈ రంగుల పండగను జరుపుకున్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

*నేలకొండపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనిలో ఫోటో విధానాన్ని రద్దు చేసి, ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని నేలకొండపల్లి మండలం సిపిఐ సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భైరవునిపల్లి గ్రామం నందు ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ప్రదేశంను ఆయన సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, మల్లెబోయిన ఉపేందర్ మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం ఫోటో విధానాన్ని రద్దు చేయాలని ఆయన అన్నారు. పని చేసే కూలీలకు హాజరు ఉండాలి కానీ ఫోటోలు



తీసివేయాలని, ఎన్.ఎం.ఎం.ఎస్ వ్యవస్థను రద్దు చేసి పనికి తగ్గ వేతనం అందించాలని అన్నారు.2006 లో కమ్యూనిస్టు పార్టీల ఒత్తిడితో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కొత్తగా విబీజీ రాంజీ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన విమర్శించారు. ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని రోజుకు కూలి రూ.500లు ఇవ్వాలన్నారు. కూలీలకు ప్రతి సంవత్సరం పార, గడ్డపార, తట్టలు, టెంట్లు ఇవ్వాలని చట్టంలో ఉన్న ఇవి ఎక్కడ అమలు కావడం లేదని తెలిపారు. జిల్లాలో సుదీర్ఘకాలం ఒకే మండలంలో ఏపీవోలు పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్ట సుఖాలను వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని అధికారులు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్, సహాయ కార్యదర్శిలు భద్రాద్రి వెంకటేశ్వరరావు, బాలెబోయిన వెంకన్న, గ్రామ కార్యవర్గ సభ్యులు కనకబండి రామయ్య, కుంచం బిక్షం, చిలువేరు రేణుబాబు, ముత్యాల వెంకటేశ్వరరావు, నూక వేంకటేశ్వరరావు, మరికంటి రాములు,పెద్దపాక వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రాజగోపాల స్వామి వారి కళ్యాణం

*నేలకొండపల్లి మార్చి 3 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామం లోని శ్రీ రాజగోపాలస్వామి దేవాలయం నందు



మంగళవారం రాత్రి శ్రీరుక్మిణి సమేత శ్రీ రాజగోపాలస్వామి తిరుకళ్యాణ మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి కాముని శ్రీకాంత్, అర్చకులు యం.రామానుజాచార్యులు, దేవాలయ పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నగరంలో ఆలయాలు మూసివేత

*వరంగల్ సిటి మార్చి3 ప్రభాతవార్త*

చంద్రగ్రహణం సందర్భంగా వరంగల్ నగరం లోని పలు ఆలయాలను మూసివేశారు. వరంగల్ లో ప్రసిద్ధి చెందిన భద్రకాళి అమ్మవారి ఆలయం లో ఉదయం 8:10 గంటల వరకు పూజలు నిర్వహించి ఆలయ ద్వారాన్ని అర్చకులు మూసివేశారు.మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా భద్రకాళీ ఆలయం తో పాటు వరంగల్ నగరంలోని ప్రముఖ దేవాలయాలను బుధవారం ఉదయం మూసివేశారు.

## ఆనందోత్సాహాలతో ఘనంగా హోలీ వేడుకలు...

### చెడుపై మంచి సాధించిన విజయం హోలీ పండుగ...

### ఏదులాపురం 7వ వార్డు కౌన్సిలర్ మహేష్

*ఖమ్మం రూరల్, ప్రభాతవార్త;*

చెడుపై మంచి సాధించిన విజయం హోలీ పండుగ అని ఏదులాపురం మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ బుర్రా మహేష్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో యువతి యువకులు అన్ని వర్గాల ప్రజలు చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు రంగులు చల్లుకొని హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



ఏదులాపురం మున్సిపాలిటి పరిధిలోని షాబాదు మైసిరెడ్డి నగర్‌లో ఏర్పాటు చేసిన హోలీ మహోత్సవంలో 7వ వార్డు కౌన్సిలర్ బుర్రా మహేష్ పాల్గొన్నారు యువతి యువకులు అన్ని వర్గాల ప్రజలు చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకొని నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల మధ్య హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ రంగులు,ప్రేమ వసంతాల పండుగగా జరుపుకునే ప్రధాన హిందూ పండుగ అని అన్నారు. ఈ పండుగ దేవతలైన రాధా, కృష్ణుల శాశ్వతమైన దైవిక ప్రేమను జరుపుకుంటుందనీ అదనంగా ఈ రోజు చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుందనీ తెలిపారు.హిరణ్యకశివునిపై నరసింహుడిగా విష్ణువు సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 29 వ వార్డు కౌన్సిలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి, కొట్టం శిరీష రంజిత్ రెడ్డి, షాబాదు సైది రెడ్డి, కళ్లెం శేషిరెడ్డి, ఉపేంద్ర రెడ్డి, రాకేష్ రెడ్డి, సురేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నరేష్, రమేష్, కిరణ్, సతీష్ రెడ్డి, వెంపటి కోటయ్య, మురళి, శివలింగం, భద్రా చారీ తదితరులు ఉన్నారు.




## యువత క్రీడా పోటీలలో రాణించాలి

*నేలకొండపల్లి, మార్చి3 ప్రభాతవార్త:*

యువత క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని చెరువుమాధారం మృత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి వెల్లడించారు. నామవరంలో జరిగిన క్రికెట్ పోటీలో ప్రధమ స్ధానం సాధించిన మంగాపురంతండా జట్టును మంగళవారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ధీరావత్



రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత తండాకు చెందిన గిరిజనులు చదువులు, ఉద్యోగాలతో పాటు క్రీడలలో సత్తా చాటుతున్నారని చెప్పారు. మంగాపురంతండా ను జిల్లాలోనే ఆదర్శంగా నిలిపేందుకు యువత ఏకతాటి పై ముందుకు సాగాలని చెప్పారు. అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. గ్రామీణ స్ధాయి నుంచి జాతీయ స్ధాయి వరకు క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షి ంచారు. క్రీడలలోనే కాకుండా సామాజిక సేవలు, గ్రామాభివృద్ధిలో కీలకంగా పని చేయాలని చెప్పారు. యువత మొత్తంకు స్పూర్తిగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ జట్టు కు సహకరించిన ధీరావత్ రాధాకృష్ణమూర్తి ని క్రీడాకారులు ఘనంగా సన్మానించారు.

## మండలంలో ఆనందోత్సహాలతో హోలీ పర్వదినం వేడుకలు.

*ఏన్కూరు, మార్చి 03, ప్రభాతవార్త :*

చిగురించే ఆకులు..వికసించే పుష్పాలతో వసంత రుతువు ఆగమనంతో ప్రకృతి అంతా రంగు రంగుల పూలతో నయానందకరంగా ఉంటుంది. మనిషి జీవితంలో కూడా కష్టసుఖాల కలబోత అని..మనిషి జీవితం రంగుల మయం కావాలి అని.. ప్రకృతి ఇచ్చే సాంకేతంగా దీనిని చెప్పుకోవచ్చు.రంగు రంగుల పండుగ హోలీ మళ్లీ రానే వచ్చేసింది.రంగు రబ్బా..రబ్బా అంటూ రంగులు చల్లుకుంటూ మండలంలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.హోలీ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఉండే హిందువులు అందరూ ఆనందంగా జ రుపుకునే పండుగ హోలీ..హోలీ అంటే అగ్ని..అగ్నితో పునీతమైంది అని అ ర్ధం.హోలీనే కాముని పున్నం..డోలికోత్సవం..రంగుల పండుగ..వసంత రుతు వుకు స్వాగతం పలుకుతూ చేసుకునే పండుగ కాబట్టి దీనిని వసంతోత్సవం అని కూడా అంటారు.ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో జరుపుకుంటాం. మన భారతీయ సంస్కృతిలో భాగంగా..ఎలాంటి పర్వదిన మైనా ఏన్కూరు మండలంలో అత్యంత ఉల్లాసంగా..ఉత్సాహంగా జరగాల్సిందే..ఆనవాయి తీగా వస్తున్న సాంప్రదాయ పండుగలలో భాగంగా..అన్నివర్గాల ప్రజలు ఆనం దోత్సవాల మధ్య జరుపుకునే సప్తవరణ శోభితమైన..సలక్షణమైన పండుగ. వసంత శోభితో పరిడి విల్లే నవ నవోనేమషమైన వేడుక రంగుల కేలి హోలీ పండుగ..మంగళవారం హోలీ వేడుకలు మండలంలో అంబరాన్నంటాయి.ఉ దయం నుండే చిన్నారులు..పెద్దలు.. మహిళలు..పురుషులు భేదం లేకుండా.. కుల మతాలకు..అతీతంగా వివిధరంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు.యువకులు బైకులు మీద తిరుగుతూ రంగులుచల్లు కుంటూ స్నేహితుల వద్దకువెళ్లి శుభాకాంక్షలు తెలుపుకుంటూ హోలీ వేడుక లు జరుపుకున్నారు.కాలనీలోని ప్రధాన కూడళ్ల వద్దకు కాలనీవాసులు చేరు కొని రంగులు చల్లుకున్నారు.అన్ని గ్రామాలలోని చిన్నారులకు అవధులు లే కుండా పోయింది.ఈ ఫెస్టివల్ ను కామ దహనం లేదా కాముడి పౌర్ణమి అని కూడా పిలుస్తారు.ఉదయం ఆరు గంటల నుండి..హోలీ వేడుకలతో మండ లం మొత్తం రంగుల మయంగా మారిపోయింది.వాడవాడలా హోలీ సంబరా లు ఘనంగా జరిగాయి.అదే విధంగా రాధాకృష్ణుల కళ్యాణం దినోత్సవం పుర స్కరించుకొని మండల పరిధిలోని రేపల్లెవాడ..నాచారం గ్రామాల మధ్య శ్రీ వీ రభద్రుస్వామి గుట్టపై వెలసిన అద్భుత శ్రీవెంకటేశ్వరస్వా మి..పద్మావతి అ మ్మ వారు దేవాలయాలలో..గార్లఒడ్డు గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో..హిమాంనగర్ గ్రామంలోని శ్రీ పంచముఖఆంజనేయ దేవాల యంలో..తిమ్మారావుపేట..తూతక్కలింగన్న పేట..గ్రామాలలోని శ్రీ కోదండ రామాలయాలలో..ఏనుకూరు గ్రామంలోని శ్రీషిరిడి సాయిబాబా మందిరం లో..అన్నపూర్ణ సమేత శ్రీ కాశి విశ్వేశ్వరస్వామి శివాలయంలో..శ్రీసీతారామ చంద్రస్వామి రామాలయంలో.. చెరువు కట్ట బజారులోని దక్షి ణ ముఖ భక్తాం జనేయ స్వామి దేవాలయంతో పాటు తదితర దేవాలయాలలో వేద పండి తులు స్వామివార్లకు అభిషేక కార్యక్రమాలు..ప్రత్యేక పూజలు నిర్వహించా రు.





# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

# సమస్యలు తీరేనా?






ఖమ్మం వైద్య విభాగం, మార్చి 3(ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో గాంధీ, నిమ్స్, ఉస్మానియా తరువాత ఎన్నో అవార్డ్స్ ను సొంతం చేసుకొని అంత పేరు ప్రఖ్యాతిగాంచిన ఖమ్మం జిల్లా కేంద్రం లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బాత్రమ్, తాగు నీరు, మాతా శిశు కేంద్రంలో పని చేయని లిఫ్ట్ ఇలా అనేక సమస్యలు సవాళ్లుగా నిలుస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి కి వివిధ ప్రాంతాల నుంచి బాధితులు, మాతా శిశు కేంద్రానికి ప్రసవానికి వచ్చిన పేద, మధ్యతరగతి వారికి ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేక అటు బాలింతలు, సహాయకులు, వృద్ధులు నానా ఇబ్బందులు ఎదుర్కొనవలసిన పరిస్థితి నెలకొంది. నవజాత శిశువుకు జన్మ ఇచ్చిన తర్వాత వారు వార్డుకు పోవాలంటే పనిచేయని లిఫ్ట్ తో చాలా ఇబ్బంది ఎదురకొంటున్నామని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం నాదుడే లేదని వారు మొరపెట్టుకుంటున్నారు. నవజాత శిశువును తీసుకువెళ్లే సమయంలో ర్యాంపు మీద నడుచుకుంటూ వెళుతుంటే మోకాళ్ళ నొప్పుతో పాటు ప్రమాదవశాత్తు ర్యాంప్ పై జారితే తమ తో పాటు చేతిలో ఉన్న నవజాత శిశువుకు కూడా ప్రమాదం వాటిళ్ళితే ఎవరు బాద్యులని బాధ వ్యక్త పరుస్తున్నారు. ఇక ఇది ఇలా ఉంటే ప్రసవం అయిన తర్వాత బాలింతను అబ్జర్వేషన్ కోసం రెండు రోజులు ప్రసవ గది లోనే ఉంచుతారు. కానీ ఆ వార్డు ప్రక్కన ఉన్న బాత్రూం లేకపోవడంతో బాలిం తలు నానా అవస్థలు పడుతూ ఆపరేషన్ దియేటర్ వెనుక ఉన్న బాత్రూమ్ వరకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని బాధితులు ఆవేదన చెందుతు న్నారు....

**దాతలు ఇచ్చిన వాటర్ ప్లాంట్‌కు దిక్కేది...**

గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి ఒక దాత లక్షలు వెచ్చించి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేపించారు. కానీ అది కూడా మూన్నాళ్ల ముచ్చటగా ముగిసిందని అంటున్నారు . మినరల్ వాటర్ ను మెయింటినెన్స్ చేసే నాదుడే లేక

అ ది



కా స్తొ

వ యూ ల ా న్

పడేవిధంగా చేశారని బాధితుల ఆరోపణ. దీంతో ఆసుపత్రికి వచ్చిన భాధితులు రోజు లీటర్ 20రూపాయలు పెట్టి బాటిల్ కొనుగోలు చేయాలంటే మా స్తోమత ఎంత ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. అసలే ఎండకాలం తాగునీటి సమస్య లేకుండా వెంటనే మినరల్ వాటర్ ప్లాంట్ ను రిపేరు చేపించాలని పలువురు కోరుకుంటున్నారు....

**హెచ్‌డిసి నిధులు ఏమాయే..**

అత్యవసర సమయాలలో ఆసుపత్రి అవసరాల నిమిత్తం వినియోగించవలసిన హెచ్ డి ఎస్( ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ) నిధులు ఏమవుతున్నాయని ప్రశ్న పలు అనుమానం దారి తీస్తున్నాయి. ఆసుపత్రిలో సమస్యల పరిష్కారానికి సొసైటీ కమిటీ ద్వారా వచ్చిన నిధులను వినియోగించుకోవాలి. ఆసుపత్రి ఆవరణలో నిర్వహించే క్యాంటీన్, వాహనం నుండి వచ్చే పార్కింగ్ రుసుము, వివిధ దాతలు నుండి వచ్చే విరాళాలు మొత్తం కూడా హెచ్ డి ఎస్ అకౌంట్ లోకి జమ అవుతాయి. ఆ అమోంట్ నుంచి ఆసుపత్రి అవసరాల నిమిత్తం వినియోగించుకోవాల్సిన బాధ్యత ఆసుపత్రి సూపర్డెంట్ కు ఉంటుంది. కానీ ఆసుపత్రిలో వివిధ రకాల సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు ఆ సమస్యలను పరిష్కరిం చడంలో ఎందుకు అశ్రద్ధ వహిస్తున్నారో అర్థం కావడంలేదని పలువురు అనుమానం వ్యక్త పరుస్తున్నారు.

**కలెక్టర్ ఆదేశాలు బేఖతారు...**

ఫిబ్రవరి 5న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఖమ్మం జనరల్ ఆసుపత్రి వైద్యులతో సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి ఆస్పత్రి వచ్చే



బాధితులకు మెరుగని వైద్యం అందించాలని, మాతా శిశు కేంద్రంలో ఉన్న లిఫ్టును ఏడు రోజుల్లో రిపేర్ చేయించాలని ఆదేశాలు ఇచ్చిన ప్పటికీ ఈనాటి వరకు ఎలాంటి మరమ్మత్తులు చేపించక కలెక్టర్ ఆదేశాలని బేఖతార్ చేస్తు న్నారని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. కనీసం మాతా శిశు కేంద్రాల్లో ప్రసవ గది పక్కన ఉన్న బాత్రూంలో కూడా నిర్వీపయోగంగా ఉన్నాయ ంటే వైద్య అధికారులు ఎంత బాధ్యతరహితంగా వ్యవ్యహరిస్తున్నారో అర్థం అవుతుందని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లో మార్క్ డ్రిల్ నిర్వహిస్తే అధికారులు ఆసుపత్రిలోని సమ స్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరి స్తారని పలువురు కోరుకుంటు న్నారు.

## గోదావరిలో ఇద్దరు వ్యక్తులు గల్లంతు

### మొదటి పేజీ తరువాయి..

గుండి నాగేశ్వరరావులు(40) హోలీ పండుగ సందర్భంగా మంగళవారం మల్లేపల్లి పార్క్ వద్ద స్నానానికి గోదావరిలోకి దిగారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి గోదావరిలో గల్లంతయ్యారు. ఈ విషయాన్ని తోటి మిత్రులు స్థానిక పోలీస్ లకు తెలుపడం తో వెంటనే మణుగూరు సిఐ పాటి నాగబాబు తన సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకొని



వారి కోసం గజ ఈతగాళ్ళు తో పాటు ఫైర్ డిపార్ట్ మెంట్ వాళ్ళు తో కలిసి గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతయిన వారిలో పద్దం ప్రసాద్ సింగరేణి ఉద్యోగి కాగా గుండి నాగేశ్వరరావు ప్రైవేటు డ్రైవర్ గా పని చేస్తున్నట్లు పోలీస్ లు తెలిపారు.



## ఉమ్మడి జిల్లా పరిధిలో ఖాళీల భర్తీకి దరఖాస్తు ఆహ్వానం

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

ఖమ్మం విద్యా విభాగం మార్చి 3 ప్రభాతవార్త:

2026, 27 విద్యా సంవత్సరంనకు గాను పూర్వ ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న (2) మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని( బాలురు) 40సీట్లు, కచనపల్లి (బాలికలు) 40సీట్లు మరియు వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోవేనపల్లి, హైదరాబాదు లో 5 తరగతి ఇంగ్లీష్ మీడియం లో (బాలురు10 సీట్లు, బాలికలు10 సీట్లు) భర్తీ చేయుటకు కొత్త ప్రవేశాలకు గత సంవత్సరమునకు చెందిన ఖాళీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ స్కూల్ లో (24) వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోవేనపల్లి హైదరాబాదు లో (11) మొత్తం (35) సీట్లు నింపుటకు తగు క్రీడలను ఎంపికల కొరకు భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి ప్రవేశములకు ఎంపిక జిల్లా స్థాయి లో ఈనెల 16 మార్చి నుండి 18 మార్చి వరకు తుది ఎంపికలు ఐటీడీఏ (ఉమ్మడి జిల్లా) స్థాయిలో 28 మార్చ్ నుండి 30 మార్చి వరకు జరుగుతాయని అన్నారు.

## శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్..

### నీటి ఎద్దడి తీరేనా...?

పాల్వంచ టౌన్, మార్చి 03, ప్రభాతవార్త:



పాల్వంచ మండల పరిధిలోని పాండురంగపురం గ్రామపంచాయతీలో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి స్థానిక ప్రజల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. గ్రామంలో ప్రధాన ప్రాంతంలో ఉన్న ఈ ట్యాంక్ సమీపంలో నిత్యం పదుల సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదం పొంచి ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత 20 రోజులుగా ట్యాంక్‌లో నీటిని నింపలేని పరిస్థితి నెలకొనడంతో గ్రామంలో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎండాకాలం ప్రారంభమైన నేపథ్యంలో తాగునీటి కొరత మరింత పెరుగుతుందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. శిథిలావస్థలో ఉన్న ట్యాంక్ ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే ట్యాంక్‌ను సాంకేతికంగా పరిశీలించి మరమ్మతులు చేయాలని లేదా ప్రత్యామ్నాయంగా నీటి సరఫరా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.